## యథేచ్ఛగా రీ ఫిల్లింగ్ దందా

జగిత్యాల: జగిత్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో సబ్సిడీ గ్యాస్ రీ ఫిల్లింగ్ దందా జోరుగా సాగుతోంది. జనావాసాల మధ్య అక్రమ దందా నడుస్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రమైన జగిత్యాలతో పాటు కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి పట్టణాల్లో, పలు మండల కేంద్రాల్లో ఈ దందా యథేచ్ఛగా సాగుతోంది. పలు గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు, గ్యాస్ డెలివరీ బాయ్స్ అక్రమార్జనకు తెరలేపి సబ్సిడీ గ్యాస్ పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తుం డడంతో రీ ఫిల్లింగ్ దందా ఉధృతంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. గ్యాస్‌ను తక్కువగా వినియోగించుకునే వారిని గ్యాస్ డెలివరీ బాయ్స్, ఏజెన్సీ నిర్వాహకులు గుర్తించి వారిచే గ్యాస్ బుక్ చేయిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సబ్సిడీని మీరే తీసు కోండి అని వినియోగదారులకు ఆఫర్ ఇచ్చి గాలం వేస్తున్నారు. దీంతో వినియోగదారులు వారి వైపు మొగ్గు చూపి గ్యాస్ బుక్ చేస్తున్నారు.


APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక


## దుబాయ్‌లో తీవ్ర ఉద్రిక్తత.. 20 నిమిషాల్లో 7 సార్లు పేలుళ్లు..

గల్ఫ్‌లో మరోసారి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దుబాయ్‌లోని జెబెల్ అలీ పారిశ్రామిక ప్రాంతంతో పాటు పోర్టు సమీపంలో బుధవారం తెల్లవారుజామున వరుస పేలుళ్లు సంభవించాయని పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. 20 నిమిషాల వ్యవధిలో ఏడు సార్లు పేలుళ్లు జరిగినట్లు పేర్కొన్నాయి. ప్రాంతీయ ఉద్రిక్తతల నేపథ్యంలో యెమెన్ నుంచి యూఏఈపై క్షిపణి దాడులు జరిగినట్లు ఇరాన్ న్యూస్ ఏజెన్సీ మెహర్ తెలిపింది. పేలుళ్లకు గల కారణంపై యూఏఈ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.


సంపుటి : 1 | సంచిక : 76 | ఆగస్టు 06 గురువారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.


## వీసా లేఆఫ్స్ 2026.. భారత ఉద్యోగుల పరిస్థితి ఇది?



ఎమెంట్స్ దిగ్గజం వీసా సంస్థ గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో సుమారు 7 శాతం.. అంటే 2,600 మంది ఉద్యోగులను తొలగించింది. తాజా లేఆఫ్స్ కారణంగా భారత్‌లో ఎంత మంది ఉద్యోగాలు కోల్పోయారనే దానిపై సంస్థ ఎలాంటి ప్రకటన చేయలేదు. భారతదేశంలోని బెంగళూరు, ముంబై, చెన్నై, హైదరాబాద్ కార్పొరేట్ కేంద్రాలలో వీసాలో 3,500 మందికి పైగా ఉద్యోగులు పని చేస్తున్నారు. అంతర్గత సమాచారం మేరకు.. వీసాలోని కొన్ని విభాగాలలో మొత్తం టీమ్‌లను తొలగించారు. ఓ చోట 28 మంది సభ్యులు ఉన్న టీమ్‌లో 10 మందిని ఒకేసారి తీసేశారు. ఉద్యోగాలు కోల్పోయిన వారిలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో పాటు కంపెనీలో 20 ఏళ్లకు పైగా పనిచేసిన సీనియర్ డైరెక్టర్లు, మేనేజర్లు ఉన్నారు. జులై 29వ తేదీ తెల్లవారుజామున 4 గంటల నుంచి 5 గంటల మధ్య ఉద్యోగులకు లేఆఫ్ ఈ-మెయిల్స్ వచ్చాయి. వీసా కంపెనీ.. ఉద్యోగాలు కోల్పోయిన వారికి 15 నుంచి 30 రోజుల నోటీస్ పీరియడ్, సెవరేజ్ ప్యాకేజీలు ఇచ్చింది. వీసా ఇంత పెద్ద మొత్తంలో ఉద్యోగులను తొలగించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన కారణంగా తెలుస్తోంది. లేఆఫ్స్‌పై కంపెనీ సీఈఓ ర్యాన్ మెక్ఇనెర్నీ స్పందిస్తూ.. 'ఈ వ్యూహంలో ఏఐ ఒక ప్రధాన భాగంగా మారింది. మానవ పర్యవేక్షణతో పనులను స్వయంగా పూర్తి చేయగల 'ఏజెంటిక్ ఏఐ' వ్యవస్థలపై కంపెనీ ఎక్కువగా దృష్టి సారిస్తోంది' అని తెలిపారు.

## డయల్ 112 ప్రారంభం

### అందుబాటులోకి 18 రకాల సేవలు..



హైదరాబాద్ : తెలంగాణలో డయల్ 112 సేవలను రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ (౧వశ్రీఖఅస్త్రుఖు ఐ+ూ జఎ ూాఖుఅఎ) కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడారు. న్యాయసాయం, వైద్యసాయం, సైబర్‌సాయం అనేక సమస్యల పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గమని వ్యాఖ్యానించారు. డయల్ 112కు ఫోన్ చేసినప్పుడు పోలీసులు దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఒకే వ్యవస్థలోకి పోలీస్, ఫైర్, అంబులెన్స్ సేవలు, TGICCC నుంచి డయల్ 112 సేవల పర్యవేక్షిస్తామని తెలిపారు. ప్రజల భద్రత, అత్యవసర స్పందన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని వెల్లడించారు. డయల్ 112 కాల్ రాగానే కాలర్ లొకేషన్ కోసం అడ్వాన్స్ అల్స్ వాడుతున్నామని పేర్కొన్నారు. డ్రోన్ బెస్ట్ టెక్నికల్ సిస్టంను త్వరలోనే తెలంగాణ పోలీసులు ఉపయోగిస్తారని వివరించారు. డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేయబోతున్నామని చెప్పుకొచ్చారు. డయల్ 112 అనేది 3.0 వర్షన్‌గా ఉంటుందని తెలిపారు. యువ ఏపీఎస్‌లు, ఏఐ టెక్నాలజీ వాడే వారిని ఇందులో భాగస్వామ్యం చేయబోతున్నామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు. బేసిక్ పోలీసింగ్ లాగా టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తీసుకువస్తున్నామని వ్యాఖ్యానించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ టవర్ దీలో రెండు ఫ్లోర్‌లను డయల్ 112కి కేటాయించామని తెలిపారు. డయల్ 100ను 2013లో కొంపల్లిలో +ఎఖ వారి సాయంతో ప్రారంభించామని ప్రస్తావించారు. వివిధ అత్యవసరాలకు ఒకే నంబర్ ఉండాలని గతంలో కేంద్రప్రభుత్వం సూచించిందని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టెక్నికల్ డెవలప్‌మెంట్ చేస్తూ వచ్చామని అన్నారు. ఇటీవల ఏఐ వచ్చాక అనేక పనులు సులువుగా అయిపోతున్నాయని డీజీపీ ఆనంద్ వెల్లడించారు.

## ఇక డబుల్ ఎంట్రీల వంతు

ఒంగోలు : ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో భాగంగా డబుల్ ఎంట్రీలు (ఒకే వ్యక్తికి రెండు ఓట్లు)పై ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటివరకు 'సర్' జరిగిన ప్రాంతాల్లో ఆ జిల్లా పరిధిలోనే డబుల్ ఎంట్రీలను పరిశీలించగా ఇప్పుడు ఇతర రాష్ట్రాలకు చెందిన ఓటర్ల జాబితాలను కూడా జిల్లాలకు కేంద్ర ఎన్నికల సంఘం పంపనుంది. వాటిని మన జిల్లా ఓటర్ల జాబితాలతో సరిచూసి డబుల్ ఎంట్రీలు ఉంటే గుర్తించనున్నారు. అందుకోసం నూతన సాంకేతిక విధానాన్ని అనుసరించనున్నారు. ఫొటో మ్యాచ్ సిమిలర్ ఎంట్రీస్ (డబుల్ ఎంట్రీలు) ద్వారా ఓట్లను గుర్తించనున్నారు. ఒకే వ్యక్తికి సంబంధించి ఇతర రాష్ట్రాల్లో, మన జిల్లాలో ఓటు ఉంటే అటువంటి వారిని గుర్తించే పనిలో పడ్డారు. ప్రధానంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి రాజధాని హైదరాబాద్‌లో, తెలంగాణలోని ఇతర జిల్లాల్లో ప్రస్తుత విభజిత రాష్ట్రానికి చెందిన ప్రజలు స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. దీర్ఘకాలంగా అక్కడే ఉంటూ ఎన్నికల సమయంలో మన రాష్ట్రానికి పెద్దఎత్తున వచ్చి ఓట్లు వేసి వెళ్తుంటారు. అలాగే ఇతర రాష్ట్రాల్లోనూ కొందరు జీవిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కూడా 'సర్' ప్రక్రియ ముగిసి ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# రాజధాని అమరావతి పరిధి పెంపు



రాజధాని అమరావతి కేంద్రంగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాజధానిలో జరుగుతున్న నిర్మాణాలకు గడువు ఖరారు చేసారు. విజయవాడ, అమరావతి మధ్య భవిష్యత్‌లో కృష్ణా నదిపై వంతెనల నిర్మాణాల పైన నిర్ణయం తీసుకున్నారు. రైల్వే లైన్ నిర్మాణానికి భూ సమీకరణ.. అదే విధంగా అమరావతి పరిధి పైనా స్పష్టత ఇచ్చారు. విజయవాడ, గుంటూరు కలిపి మెగా సిటీగా రాజధాని పైన పరిశీలన చేయాలని నిర్ణయించారు. అమరావతి ప్రణాళికలు.. అమలు.. నిర్మాణాల పైన సీఆర్డీఏ అథారిటీ సమీక్ష చేసింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. అందులో భాగంగా 29 గ్రామాలే రాజధాని పరిధి కాకుండా.. విజయవాడ, గుంటూరు కలిపి మెగా సిటీగా చేయాలనే ప్రణాళిలను పరిశీలన చేసి.. నిర్ణయం తీసుకోవాలని డిసైడ్ అయ్యారు. అదే విధంగా నిర్మాణంలో ఉన్న భవనాలు.. రోడ్ల పైన అధికారులు వివరాలు సమర్పించారు. కాగా.. ఇన్నర్ రింగ్‌రోడ్డు, రైల్వేలైన్ నిర్మాణానికి మోతడక గ్రామంలో భూమిని సేకరిస్తున్నామని, అక్కడ 2,340 ఎకరాలు ఇచ్చేందుకు అథారిటీ ఆమోదించిందని మంత్రి నారాయణ వివరించారు. పల్నాడు జిల్లాలో దేవదాయ శాఖకు చెందిన 244.39 ఎకరాల ఇనామ్ భూములను భూసమీకరణ కింద తీసుకొని, రూ.122 కోట్లు చెల్లించడానికి అంగీకారం తెలిపిందని పేర్కొన్నారు.

2014-19లో ప్రారంభించిన హ్యాపీనెస్ట్ ప్రాజెక్టుకు సంబంధించి రెన్యువల్ ఫీజు రద్దు చేయడానికి ఏపీ రెరా అంగీకరించిందని చెప్పారు. సీడ్ యాక్సిస్ రోడ్డు ప్రారంభ ముహూర్తం కాగా, రైతులకు యాన్యుటీ కింద గత నెలలో రూ.300 కోట్లు చెల్లించామని, దీనికోసం తీసుకున్న రుణానికి ర్యాటిఫికేషన్ చేశామన్నారు. 9 గిగావాట్ల డేటా సెంటర్‌కు టెండర్ పిలిచేందుకు అథారిటీ ఆమోదం తెలిపిందని మంత్రి వెల్లడించారు. విజయవాడ, అమరావతి మధ్య భవిష్యత్ లో కృష్ణా నదిపై ఎన్ని వంతెనలు అవసరమవుతాయనే అంశంపై కన్సల్టెంట్లతో అధ్యయనం చేయించనున్నారు. 2014-19లో ప్రారంభించిన అమరావతిలో నెట్‌వర్క్ విస్తరణ కోసం 20 ప్రాంతాల్లో 5జీ టవర్ల ఏర్పాటుకు టెండర్లు పిలిచామని తెలిపారు. రోప్‌వే ప్రాజెక్టును పీపీపీ మోడల్‌లో చేపట్టేందుకు రైల్వేస్టేషన్, బస్టాండ్, దుర్గగుడి, పున్నమిఘాట్, భవానీ ఐల్యాండ్ మీదుగా వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుసంధానించేలా అనుమతి ఇచ్చామని వెల్లడించారు. క్వాంటమ్ వ్యాలీలో 18 అంతస్తులతో రెండు టవర్లు నిర్మించేందుకు రూ.1,205 కోట్లతో ఎల్అండ్‌టీకి అప్పగించామని చెప్పారు. సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు దాదాపు పూర్తి కావటంతో, వర్షాలు రాకుండా ఉంటే ఈ నెల 13న సీఎం చంద్రబాబు దానిని ప్రారంభించాలని నిర్ణయించారు.

## చంద్రబాబు హిట్ లిస్టులో ఐదుగురు మంత్రులు..



ఏపీలో మంత్రివర్గ ప్రక్షాళన అంశం మరోసారి తీవ్ర చర్చకు దారితీస్తోంది. రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు పూర్తయిన తర్వాత మంత్రివర్గంలో మార్పులు చేర్పులు జరిగే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కొందరు మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారని, వారిని మార్చి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారని అంటున్నారు. దీనిపై తాజాగా మంత్రులతో జరిగ్గిన టెలికాన్ఫరెన్సులో సీఎం సంకేతాలిచ్చారని విస్తృత ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గంలో ఐదుగురు మంత్రుల పనితీరు నిరాశజనకంగా ఉందని మందలించడంతోపాటు ప్రతిపక్షాన్ని సమర్థంగా ఎదుర్కోవడం, ఇంచార్జులుగా ఉన్న జిల్లాలను నిర్లక్ష్యం చేస్తుండటాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారని చెబుతున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మంత్రులు ఎలా పనిచేయాలనే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సమయంలో మంత్రుల పనితీరుపై ఆయన చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా విస్తరణకు సంకేతాలుగా పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వ, పార్టీ వ్యవహారాల్లో మంత్రుల అనుకున్న విధంగా ఫలితాలు సాధించలేకపోతున్నారని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేయడం పార్టీలో హాట్ టాపిక్ అవుతోంది. సీఎం వ్యాఖ్యలను పరిశీలిస్తే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కేబినెట్‌లో భారీ మార్పులు జరగడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతున్నా మంత్రులు ఆయా శాఖలపై పట్టు సాధించలేకపోతున్నారని సీఎం భావిస్తున్నారని అంటున్నారు. ఇదే విషయమై టెలీకాన్ఫరెన్స్‌లో కుండబద్దలు కొట్టినట్లు చెప్పేశారని వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యంగా ప్రతిపక్షాలు చేస్తున్న నిరాధార ఆరోపణలను తిప్పికొట్టడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో కొందరు మంత్రులు మౌనంగా ఉండటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారని అంటున్నారు. "ప్రతి విషయాన్నీ నేనే స్వయంగా చెప్పాలంటే కుదరదు. ఇక నుంచి ప్రతి ఒక్కరూ మిషన్ మోడ్‌తో పనిచేయాలి. మంత్రులు మౌనంగా ఉంటే సహించేది లేదు" అంటూ ఆయన మంత్రులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారని ప్రచారం జరుగుతోంది. ఐదుగురు మంత్రులపై అసంతృప్తి పార్టీ వర్గాల్లో జరుగుతున్న చర్చ ప్రకారం మంత్రివర్గంలో సుమారు ఐదుగురు టీడీపీ మంత్రులపై చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారని అంటున్నారు. రెండేళు అవుతున్నా పూర్తిస్థాయిలో పనిచేయలేకపోవడం, ఫైళ్ల క్లియరెన్స్, నిర్ణయాల అమలులో అలసత్వంగా ఉంటున్నారని సీఎం గుర్తించారని అంటున్నారు. ఇక జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులుగా కూడా సరిగా బాధ్యతలు నిర్వర్తించడం లేదని సీఎం చీవాట్లు పెట్టినట్లు చెబుతున్నారు. పార్టీ నాయకుల మధ్య అంతర్గత సమన్వయాన్ని సాధించడంలో విఫలమవుతున్నారని తనకు ఫిర్యాదులు అందాయని సీఎం వెల్లడించారని చెబుతున్నారు. అంతర్గత పోరును తగ్గించాలని పదే పదే చెబుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే ప్రక్షాళనకు గీతరావ్యం? ఈ పరిస్థితుల్లో మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీ కరించాలని సీఎం భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ఇందుకు ముహూర్తం తీయవచ్చని అంటున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించారు. స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీలు ఒక్క చోట కూడా ఓటమి చవిచూడకూడదని, ఎక్కడా అలసత్వానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ శ్రమించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ నిరంతరం మీడియా ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా, దాని తాలూకు ఫలితం ఓట్ల రూపంలో మారకపోతే ఎలాంటి ప్రయోజనం ఉండదని తేల్చిచెప్పారు. తానే స్వయంగా మంత్రుల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించనున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. "పనితీరు మెరుగుపరుచుకోని వారు ఆలోచన చేసుకోవాలి" అంటూ ఆయన పరోక్షంగా పదవుల నుంచి తొలగించేలా సంకేతాలు ఇచ్చారని అంటున్నారు. వచ్చే స్థానిక ఎన్నికల ఫలితాలను బట్టి కేబినెట్‌లో కీలక మార్పులు ఉండే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి, పాలనలో వేగం పెంచాలని, ప్రతిపక్షాల దాడిని ధీటుగా తిప్పికొట్టాలని చంద్రబాబు ఇస్తున్న హెచ్చరికలు కేబినెట్ మంత్రుల్లో గుబులు పుట్టిస్తున్నట్లు చెబుతున్నారు.

## షేక్ హసీనా ప్రసంగంతో భారత ప్రభుత్వానికి సంబంధం లేదు



భారత భూభాగం నుంచి షేక్ హసీనా బంగ్లా అంతర్గత రాజకీయాల గురించి మాట్లాడడంపై వివాదం నెలకొంది. హసీనా భారతదేశంలో రాజకీయ ప్రసంగం ఇవ్వడం వల్ల ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం పడొచ్చని బంగ్లాదేశ్ ఆందోళన వ్యక్తం చేసింది. పొరుగు దేశం భారత్‌తో ఉన్న స్నేహపూర్వక సంబంధాలు చెడిపోవాలని తాము కోరుకోవడం లేదని బంగ్లా విదేశాంగశాఖ సహాయ మంత్రి షామా ఒబేద్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని భారత్ అర్థం చేసుకుంటుందని ఆశిస్తున్నట్టు తెలిపారు బంగ్లా ఆరోపణలపై భారత్ విదేశాంగ శాఖ స్పందించింది. ఈ కార్యక్రమాన్ని పూర్తిగా ఒక ప్రైవేట్ మీడియా సంస్థ నిర్వహిస్తోందని తెలిపింది. షేక్ హసీనా ప్రసంగానికి, భారత ప్రభుత్వానికి ఎలాంటి సంబంధమూ లేదని, ఆ వేదికపై వ్యక్తమయ్యే అభిప్రాయాలు ప్రభుత్వ అధికారిక వైఖరిని ప్రతిబింబించవని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి స్పష్టం చేశారు.

## పవన్ కల్యాణ్ ఆదేశాలతో పులుల మరణాలపై అధికారుల ముమ్మర తనిఖీలు



నంద్యాల జిల్లా : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో పులుల మరణాలపై అటవీ శాఖ అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అధికారుల తనిఖీల్లో ఆత్మకూరు అటవీ శాఖ డివిజన్‌లో ఓ వ్యక్తి వద్ద పులి గోర్లను అటవీశాఖ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని రహస్యంగా ఫారెస్ట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసు విచారణ అనంతరం పూర్తి వివరాలు మీడియాకు వెల్లడిస్తామని అటవీశాఖ అధికారులు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు పులుల మరణాలపై విచారణకు ప్రత్యేక బృందాన్ని అటవీశాఖ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## ఇథనాల్ పెట్రోల్‌పై దుష్ప్రచారం..




ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ అంశానికి సంబంధించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న కంటెంట్‌పై బాంబే హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ ఎక్స్, మెటాలలో ఉన్న అభ్యంతరకర కంటెంట్‌ను వెంటనే తొలగించాలని ఆదేశించింది. ఇందులో ఏఐ ఆధారంగా క్రియేట్ చేసిన కంటెంట్ కూడా ఉందని పేర్కొంది. సంబంధిత కంటెంట్‌ను ఎవరు సృష్టించారు? ఎవరు అప్‌లోడ్ చేశారు? అనే వివరాలను తమకు అందజేయాలని ఎక్స్, మెటా సంస్థలను బాంబే హైకోర్టు ఆదేశించింది. సోషల్ మీడియా వేదికలపై తప్పుడు సమాచారం, మార్ఫింగ్ చేసిన వీడియోలు, ఏఐ ఆధారిత కంటెంట్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఆదేశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సాంకేతికత అభివృద్ధి సహా ఏఐ బేస్డ్ కంటెంట్ వినియోగం రోజు రోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో.. వ్యక్తుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకుండా చర్యలు చేపట్టాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.

## ప్రధాని మోదీకి క్షమాపణ చెప్పిన మెటా సీఈఓ జుకర్‌బర్గ్

ప్రధాని నరేంద్ర మోదీకి సంబంధించిన ఫేస్‌బుక్ పోస్టు తొలగింపు వ్యవహారంపై మెటా దిగొచ్చింది. ఈ మేరకు మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ క్షమాపణలు చెప్పినట్లు తెలుస్తోంది. చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన కంటెంట్ (జూూవీ), డీప్‌ఫేక్‌ల వ్యాప్తి, ప్లాట్‌ఫామ్ నిర్వహణలో జరిగిన తప్పిదాలపై మెటా విచారం వ్యక్తం చేసినట్లు సమాచారం. అలాగే.. కొన్ని రకాల కంటెంట్‌ను బూస్ట్ చేసేందుకు భారీగా డబ్బులు తీసుకున్నట్లు మెటా బృందం అంగీకరించిందని కొన్ని వర్గాలు తెలిపినట్లు పీటీఐ కథనం పేర్కొంది. ఈ వ్యవహారంపై మెటా క్షమాపణలు చెప్పడంతో పాటు తమ ప్లాట్‌ఫామ్ నిర్వహణలో జరిగిన పొరపాట్లను కూడా మెటా అంగీకరించినట్లు తెలుస్తోంది.

# మానసిక సంఘర్షణ కలగాలి !

ప్రస్తుత పరిస్థితులలో మనుష్యులలో మానవత్వం అనేది మంటగలిసి పోయిందేమో అనే సందేహం వస్తుంది అని నీతి,అక్రమాలు,మోసాలు,ద్రోహాలు వంటి దుష్టలక్షణాలు మనిషిలో అంతర్లీన మైపోయాయి. ఇవన్నీ దేశంలో విలయతాండం చేస్తున్న తరుణంలో మానవత్వం నశించిపోతూ, నీరసించిపోయి చిక్కి శల్యమై అస్థిపంజరంలా మారిపోయింది. ఇంత కంఠశోష దేనికంటే ఇటీవల కేరళలో అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా ఓ కారు నడుపుతున్న వ్యక్తి రోడ్డు తన సొంత సొత్తు అన్నట్లు అంబులెన్స్ డ్రైవర్ ఎంతగా హారన్ కొడుతున్నా లెక్కచేయకుండా కనీసం బుద్ధి లేకుండా తన కారును నడపడం చూస్తుంటే చాలా చిరాకనిపించింది. అంబులెన్స్ అంటేనే అందరూ దారి ఇస్తారు. ఇవ్వాలి కూడా. (విదేశాలలో ముఖ్యంగా ప్రాణాలను తృణ ప్రాయంగా భావించే ఇజ్రాయిల్ తో సహా అనేక దేశాల్లో అంబులెన్స్ మార్గం అని ప్రత్యేక రోడ్లు ఉన్నాయి.)ఎందుకంటే అంబులెన్స్‌లో సీరియస్‌గా చికిత్స అందించాల్సిన వారు ఉంటారు అనే నమ్మకం ఉంటుంది. కాబట్టి ఆ కారు వాలాని తరువాత పోలీసులు పట్టుకుని 2.5 లక్షల జరిమానా విధించార కొండి. అది వేరే విషయం. అంబులెన్స్‌కి సైడ్ ఇవ్వకపోవడంలో ఆ జాప్యం వలన ఆ అంబులెన్స్‌లో వున్న పేషెంట్ పరిస్థితి విషమంగా మారితేనో లేక సదరు వ్యక్తి మరణిస్తేనో ఏమిటి పరిస్థితి? జరిమానా విధించి, లైసెన్స్‌ను రద్దు చేస్తే సరిపోదు, సదరు వ్యక్తికి పశ్చాత్తాపం చెందేలా జైలు శిక్ష విధించాలి. కారు డ్రైవర్ లాంటి మూర్ఖులు దేశంలో కోకొల్లలు. అటువంటి గ్యాంగే గుజ రాత్‌లో ఓ మెడికల్ కాలేజీ విద్యార్థి అనిల్‌ను అదే మెడికల్ కాలేజీకి చెందిన కొందరు విద్యార్థుల 3 గంటల పాటు నిలబెట్టగా ఆ విద్యార్థి అక్కడికక్కడే కూలబడిపోగా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందిన వైనం చూస్తుంటే నిజంగా చాలా భయం వేస్తుంది. డాక్టర్ చదువు చదువుతూ ఇంత కర్కశంగా ఆ మెడికల్ విద్యార్థులు ఎలా ఉన్నారో అర్థం కావడం లేదు. ర్యాగింగ్ భూతం పూర్తిగా నాశనం కాలేదు. చాలా కళాశాలల్లో ఈ ర్యాగింగ్ భూతాన్ని బ్యాండ్ చేశారు. కాని మూలాలతో ఈ మహమ్మారిని నాశనం చేయలేదు. ఇలా ర్యాగింగ్ చేసి ఒక విద్యార్థి చావుకి కారణమైన ఆ విద్యార్థులందరినీ మెడిసిన్ చదవడానికి అనర్హులని చేయాలి. అంతే కాకుండా మరే ఏ ఇతర డిగ్రీలు సంపాదించుకునే అవకాశం లేకుండా చేయాలి. అలా చేస్తేనే మిగిలిన వారికి కూడా బుద్ధి వస్తుంది. కంటికి కన్ను, పంటికి పన్ను అన్నట్లుగా కఠినమైన శిక్షలు విధించాలి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అనాథలకు దివ్యాంగులకు సేవలు చేస్తూ వారి బాగోగులు చూస్తు వారి వస్త్రాలను ఉతుకుతూ వారి ప్రతీ అవసరతలనూ తీర్చే విధంగా వారికి శిక్ష వేయాలి. కనీసం అప్పుడైనా వారిలో మార్పు రావచ్చు. వారికంటే మా జీవితాలే నయమనే మానసిక సంఘర్షణ కలిగి వారిలో మార్పు రావాలి. గుడ్డిలో మెల్లగా ఐ.ఎన్.సి, సి.పి.ఎం.లకు చెందిన కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణలో వారు మానవత్వాన్ని, బాధ్యతలు విస్మరించ కుండా అంబులెన్సుకు దారి ఇచ్చి తమ ఘర్షణను కొనసాగించడం చూస్తుంటే బక్కచిక్కిన మానవత్వం ఊపిరితోనే ఉన్నందుకు ఊరటగా ఉంది.



– గొర్రెల సత్యవతి, సెల్: 9492387819

# 80 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా వేడుకకు ఘన ఏర్పాట్లు



రాజమహేంద్రవరం, ఆగస్టు 5 జి.ఎస్.బి వార్త : ఆగస్టు 15న నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, జాతీయతా స్ఫూర్తి ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించే వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాలు, స్టాళ్లు, విశిష్ట సేవలందించిన వారికి ప్రశంసా పురస్కారాల కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, విద్యార్థులు, వీఐపీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# డయల్-112 దుర్వినియోగం, న్యూసెన్స్ పై 3 గురిపై కేసు నమోదు

## సామాజిక సేవా శిక్ష విధించిన కోర్ట్

గోకవరం ఆగస్టు 5 జి ఎస్ బి వార్త : గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యవసర సేవ డయల్-112 సేవను దుర్వినియోగం చేసిన, బహిరంగ ప్రదేశంలో న్యూసెన్స్ సృష్టించిన 3 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, న్యాయస్థానం ఎదుట హాజరుపరిచగా, నిందితులకు 3 రోజుల సామాజిక సేవ (జశీఎఎబఅఖఎ ఱఙఎ) శిక్ష విధించినట్లు గోకవరం ఎస్సై వి. ఎన్.వి. పవన్ కుమార్ మంగళవారం తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు ఎస్సై పర్యవేక్షణలో నిందితులతో గోకవరం థానా సెంటర్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహింపజేసి, వారితో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రోడ్డు భద్రత నియమాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శింపజేశారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలు మరియు ఆస్తుల రక్షణ కోసం పనిచేసే డయల్-112 అత్యవసర సేవలను ఎట్టి పరిస్థితుల్లోనూ దుర్వినియోగం చేయరాదని తెలిపారు. దానివలన నిజంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితులకు సహాయం ఆలస్యం జరిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. అలాగే ప్రజా ప్రదేశాల్లో న్యూసెన్స్ సృష్టించడం చట్టరీత్యా శిక్షార్హమని, ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# నిరుద్యోగులకు గొప్ప అవకాశం



గోకవరంఆగష్టు 5 జీ ఎస్ బి వార్త : రాజమండ్రిలోని జిల్లా ఉపాధి కార్యాలయం ప్రాంగణంలో ఈనెల 6న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సీహెచ్ శిరీష తెలిపారు. ఈ మేళాలో పలు ప్రముఖ కంపెనీలకు చెందిన ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, ఏదైనా డిగ్రీ, ఎంబీఏ పూర్తి చేసి, 19 నుంచి 30 ఏళ్ల వయస్సు గల ఆసక్తి కలిగిన వారు ఈ ఇంటర్వ్యూలకు అర్హులని వివరించారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



గోకవరం ఆగస్టు 5 జి ఎస్ బి వార్త : గోకవరం మండలం గుమ్మలదొడ్డి గ్రామ సమీపంలో చీఎ5 16 రోడ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్. పై వెళ్తున్న వ్యక్తి మృతి చెందాడు. మృతుడి గోకవరం మండలంలోని రంప ఎర్రపాలెం గ్రామానికి చెందిన కాళ్ల వీర వెంకట సత్యనారాయణ గా తెలియ వచ్చింది. మోటర్ బైక్ పై వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో సత్యనారాయణ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న ఎస్సై నాగమణి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శానిటేషన్ పై సమావేశం నిర్వహించిన డి డి ఓ వీణ దేవి





గోకవరంఆగస్టు 5 జి ఎస్ బి వార్త : గౌ. జిల్లా కలెక్ట్ మేడం వారి ఆదేశాలు ప్రకారం రాజమహేంద్రవరం డివిజన్ డెవలప్మెంట్ అధికారి శ్రీమతి. వీణా దేవి మేడం, ఎజూఎశీ గారితో కలిసి గోకవరం మండలం, గుమ్మలదొడ్డి గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలతో, శానిటేష్ మరియు ఇతర ప్రజా సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో VOAs, ICDS సిబ్బంది, ANMs, MPTs మేడం కోట సత్యవతి గారు, మాజీ MPP అశోక్, మాజీ వార్డ్ నెంబర్ అబ్బిరెడ్డి రాంబద్రం గారు, కోట చిన్న సూరిబాబు గారు,రాజకీయ నాయకులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో గ్రామ పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ సంబంధిత సమస్యలు, వీధి దీపాలు, డ్రైనేజీ మరియు ఇతర ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు. గ్రామస్తులు తెలిపిన సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి, వాటి సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాటిలో 1. చెరువు పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ తొలగించి ఎదురుగా ఉన్న స్థలంలో డంపింగ్ యార్డ్ వేయవలసిందిగా ఆదేశించి ఉన్నారు. 2. Sc, Bc ఏరియా సెంటర్ పాయింట్ లో ఉన్న ఇటీవల నిర్మించిన జల్ మిషన్ ద్వారా నిర్మించిన ట్యాంకు నుండి ఇంటికి నీటి సరఫరా చేయుటకు ఎలక్ట్రికల్ ఏఈ గారితో మాట్లాడి సమస్య పరిష్కరించ వలసింది గా ఎజూఎశీ వారిని అదించి ఉన్నారు. 3. డ్రైన్ లో ఉన్న పూడికలు తీయవలసిందిగాను, కొత్తగా ఎస్సీ పేట నుండి మెయిన్ రోడ్ కి కొత్త ఎలక్ట్రికల్ లైన్లు ఏర్పాటు చేయవలసిందిగాను పంచాయతీ అభివృద్ధి అధికారి వారిని ఆదేశించి ఉన్నారు. సదరు పైన తెలిపిన సమస్యలు వారం పది రోజుల్లో క్లియర్ చేసి రిపోర్టు సంబంధిత ఫొటోస్ తో నివేదిక పంపవలసిందిగా ఎజూఎశీ వారిని రాజమహేంద్రవరం డివిజన్ డెవలప్మెంట్ అధికారి వారు ఆదేశించి ఉన్నారు.

# ఘనంగా సుబ్బాలమ్మవారి జాతర మహోత్సవాలు

అమలాపురం ఆగస్టు 5( జి ఎస్ బి వార్త ) : ఆంధ్ర ఆటోవాలా వర్కర్స్ యూనియన్ అమలాపురం ఆర్టీసీ బస్టాండ్ శుభకలశం సెంటర్ ఆటో కార్మికుల ఆధ్వర్యంలో ఆషాడ మాసశీ సందర్భంగా సుబ్బాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ డివిజన్ అధ్యక్షులు బోలిశెట్టి శంకర్ ఆధ్వర్యంలో అమ్మవారి సేవా కార్యక్రమాలు మేళ తాళాలు., గరగ డాన్సులు, బాణాసంచ కాల్పుల, నడుమ ఘనంగా నిర్వహించారు. శంకర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా శ్రీ సుబ్బాలమ్మ రాజ్యలక్ష్మి నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు తమ కార్మికుల పై ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు వాసంశెట్టి సత్తిరాజు. ఊటాల వెంకటేష్. సిపిఐ జిల్లా కన్వీనర్ కె.సత్తిబాబు. మట్టపర్తి నారాయణ. నున్న వెంకట మాధవరావు. కోరుకొండ సుధీర్ టేకుమూడి రాంబాబు రాజాని రాంబాబు, జంగా దుర్గారావు,.పులిమే శ్రీను. పరంజ్యోతి.నేదునూరి రాంబాబు ఉండ్రు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



# రోగులకు మెరుగైన వైద్యం అందడమే ప్రధాన ధ్యేయం

## త్వరలోనే ఓపీ రద్దీ, ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం..

## జీజీహెచ్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్..



కాకినాడ సిటీ ఆగస్టు 05 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో (జీజీహెచ్) ఓపీ కౌంటర్ల వద్ద సాధారణం కంటే ఎక్కువ సమయం పడుతుందనే ఫిర్యాదుల నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జీజీహెచ్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. జీజీహెచ్ వైద్య అధికారుల తో కలిసి జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లోని యూరాలజీ, జనరల్ మెడిసిన్, పల్మనాలజీ, ఓపీ ల్యాబ్, ఎక్స్-రే మిషన్, డ్రగ్స్ స్టోరేజ్, ఫార్మసీ డిస్పెన్సరీ, ఆర్థో ఓపీ, సర్జరీ ఓపీలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలను నేరుగా పరిశీలించి,అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. వివిధ వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ నేరుగా మాట్లాడి అందుతున్న సేవలు, వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందడమే ప్రధాన ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని తెలిపారు. జీజీహెచ్ కు సంబంధించి సర్జికల్ ఓపీ, ఆర్థో ఓపీ, జనరల్ మెడిసిన్ ఓపీ విభాగాలలో ఎక్కువగా రద్దీ ఉన్నట్లుగుర్తించామన్నారు. ఇక్కడ ప్రధానంగా రెండు సమస్యలు ఉన్నట్లు గుర్తించామని,ఒకటి ఉన్న స్థలం ఇరుకుగా ఉండటం, రెండవది పేషెంట్స్ ఉదయం సమయంలోనే ఎక్కువ రావడం అని జిల్లా కలెక్టర్ తెలిపారు ..ఈ రెండు అంశాల వల్ల ఎక్కువ సమయంతో పాటు రద్దీ సమస్య ఏర్పడుతోందని, దీన్ని సమస్యలకు శాశ్వతంగా పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రధానం గా సాఫ్ట్‌వేర్ లో సర్వర్ సమస్యల వల్ల కొన్ని లోపాలు ఉన్నట్లు గుర్తించా మని వాటిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెల్లడించారు. మందుల పంపిణీకి సంబంధించి తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ, సర్వర్ ఇష్యూ వల్ల ఆలస్యం జరుగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆ సర్వర్ సమస్యను వెంటనే పరిష్కరించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మందుల సరఫరా చేసేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. అలాగే ఓపీ ఫార్మసీ దగ్గర అవసరమైన కంప్యూటర్లు త్వరలోనే కొనుగోలు చేసి అందు బాటులోకి తీసుకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. జీజీహెచ్ లో సమస్యలకు శాశ్వత పరిష్కారానికి గౌరవ ఆరోగ్య శాఖ మంత్రి వర్యుల సహకారంతో కొత్త ఓపీ బ్లాక్ శాంక్షన్ అయిందని,దానికి సంబంధించిన ప్రతిపాదన లు తయారు చేసి రాష్ట్ర స్థాయికి పంపామని, త్వరలోనే టెండర్లు ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. వచ్చే నెలలోనే దీనికి శంఖస్థాపన కార్య క్రమం కూడాచేపట్టనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. తాత్కాలికంగా సమస్యను పరిష్కరించడానికి అదనపు సీటింగ్ ఏరియాతో పాటు సక్రమమైన టోకెన్ విధానాన్ని పాటించాలని జీజీహెచ్ వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాబోయే కొన్ని వారాల్లో ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మందుల సరఫరా,సజావుగా ఓపీ సేవలు జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ డా. శ్రీనివాసన్, అడ్మినిస్ట్రేటర్ ఎన్.శ్రీధర్, సీఎస్ఆర్ఎంఓ డా. మెహర్, నర్సింగ్ అధికారులు, ఇతర జీజీహెచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "డ్రగ్స్ వద్దు - ప్రాణం ముద్దు" అవగాహన ర్యాలీ



కాకినాడ సిటీ ఆగస్టు 5 జి ఎస్ బి వార్త : జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) మరియు కాకినాడ ఇంచార్జ్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ పర్యవేక్షణలో పోర్ట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి సునీల్ కుమార్ "డ్రగ్స్ వద్దు -- ప్రాణం ముద్దు" అనే నినాదంతో స్థానిక ప్రజలు, యువతతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని, భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా సమాజంలో నేరాల పెరుగుదలకు కూడా కారణమవుతుందని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలు వంటి సానుకూల మార్గాల వైపు అడుగులు వేయాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా అత్యవసర సేవల కోసం 112కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన ర్యాలీలో పోర్ట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అనంతబాబు బెయిల్ పిటిషన్ రద్దు



కాకినాడ సిటీ ఆగస్టు 5 జి ఎస్ బి వార్త : వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ముద్దాయిగా ఉన్నటువంటి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ అనంత బాబుకు సాక్షులను బెదిరిం బెదిరించి సుప్రీంకోర్టు ఇచ్చిన వేలు నిబంధనల ఉల్లంఘించారని హత్య కేసులో బెయిల్ రద్దు చేయడం జరిగింది. హత్య కేసులో సాక్షులను నిర్బంధించి బెదిరించి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు బలవంతంగా ప్రలోభపెట్టి తమకు అనుకూలంగా వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్ష్యం చెప్పాలని బెదిరించిన కేసులో సుమారు నలుగురు సాక్షం నుంచి 4 లక్షల రూపాయలు పోలీసు వారికి స్వాధీనం చేయడం జరిగినది అలాగే నాలుగో ముద్దాయిగా ఉన్న వ్యక్తి వద్ద నుంచి పాతికవేల రూపాయలు ఒప్పుదల స్టేట్మెంట్ ద్వారా స్వాధీనం చేసుకోవడం అయినది. సాక్షులను ప్రభావితం చేసి ప్రలోభాలకు గురి చేశారని సర్పవరం పోలీసులు పెట్టిన కేసు లో ప్రథమ ముద్దాయిగా ఉన్నటువంటి వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబు రెండోసారి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో వేసుకున్న బెయిలు కూడా బుధవారం న్యాయమూర్తి జునాయిడ్ అహ్మద్ మౌలానా డిస్మిస్ చేస్తూ ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ళ సుబ్బారావు వాదించారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్ )రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ కార్యదర్శి పిట్టా వరప్రసాద్ తెలిపారు

# సీపీఐ పాదయాత్రల గోడపత్రిక ఆవిష్కరణ :

### సామర్లకోటలో ముగింపు బహిరంగ సభ



కాకినాడ సిటీ ఆగస్టు 5 జి ఎస్ బి వార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడమే లక్ష్యంగా ఈ నెల 6 నుంచి 13 వరకు సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు. బుధవారంసామర్లకోట–పిఠాపురం రోడ్డులో పాదయాత్రల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ?ప్రచార నినాదం: "మార్పు రావాలి––మార్పు అనివార్యం" నినాదంతో ఆగస్టు 6 నుండి 15 వరకు గ్రామాలు, పట్టణాల్లో ప్రచారం జరుగనుంది. సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ 'ఛలో ఢిల్లీ' మహా ర్యాలీ చేపట్టనున్నారు.?ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. రైతులకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (మీఎ్రా) గ్యారంటీ కల్పించాలి. నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలి.?మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి.?ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా, కేంద్ర నిధులు, కేజీ బేసిన్ గ్యాస్–చమురు వనరుల్లో రాష్ట్రానికి 50 శాతం వాటా సాధించాలి.?సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఈ పాదయాత్రలు 8 రోజుల పాటు సాగుతాయని, దీని ముగింపు బహిరంగ సభ సామర్లకోటలో జరుగుతుందని వివరించారు. కార్మికుల 8 గంటల పనిదినాలను 12 గంటలకు పెంచే నిర్ణయాలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పి. సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కశింకోట కిషోర్, బొత్స శ్రీను, కె. ఆనందరావు, అర్జునరావు, ఎం. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# మాదిగలకు ఎమ్మెల్సీ ఇస్తామన్న హామీని చంద్రబాబు నిలుపుకోవాలి : ఎమ్మార్పీఎస్ డిమాండ్



కాకినాడ సిటీ ఆగస్టు 5 జి ఎస్ బి వార్త : 2024 ఎన్నికల సమయంలో మాదిగ సామాజికవర్గానికి ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయిస్తానని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తక్షణమే నిలుపుకోవాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. బుధవారం కాకినాడ కచేరిపేటలోని కమ్యూనిటీ హాల్ లో జిల్లా ఇన్‌ఛార్జ్ పసుపులేటి చిన్నబాబు మాదిగ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ మాట్లాడుతూ... ప్రస్తుతం ఖాళీ అవుతున్న శాసనమండలి (ఎమ్మెల్సీ) స్థానాల్లో ఒకదానిని మాదిగలకు కేటాయించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు 2024 ఎన్నికల్లో తామంతా టీడీపీ విజయం కోసం తీవ్రంగా శ్రమించామని గుర్తుచేశారు. చంద్రబాబు మాదిగల రాజకీయ, సామాజిక ఎదుగుదలకు అనేక హామీలు ఇచ్చారని, అయితే గెలిచాక ఆ హామీలను విస్మరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.?వెంటనే మాదిగలకు ఎమ్మెల్సీ స్థానం ఇస్తున్నట్లు చంద్రబాబు ప్రకటన చేయాలని, లేనిపక్షంలో రాబోయే నాలుగు రోజుల్లో భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం నుండి స్పందన రాకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదిగల రాజకీయ సత్తా ఏమిటో చూపిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా ఎంఎల్ఎఫ్ అధ్యక్షుడు కిలాడి దయానందరాజు, కో ఇన్‌ఛార్జ్‌లు పలివెల నవీన్, వల్లూరు సత్తిబాబు, కాకినాడ నగర అధ్యక్షుడు తుమ్మలపల్లి సంతోష్, ఎంఎస్పి నాయకులు పల్లపాటి శీను, దూలపల్లి వెంకటరమణ, విప్పర్తి రవి, వేమగిరి రవి, ఉడత వీరబాబు, ఇంధన చిన్నారి, మిరియాల వీరబాబు, నరుకుర్తి రాజు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ జడ్పీటీసీ గుబ్బల తులసీకుమార్ భూ ఆక్రమణ చేశారు

### కలెక్టర్‌కు బాధితుడి ఫిర్యాదు



కాకినాడ సిటీ ఆగస్టు 5 జి ఎస్ బి వార్త : వైసీపీకి చెందిన యు.కొత్తపల్లి జడ్పీటీసీ గుబ్బల తులసీకుమార్ తన భూమిని ఆక్రమించుకున్నారని కాకినాడ రూరల్ ఇంద్రపాలెం గ్రామానికి చెందిన పేరూరి పద్మారావు బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేసిన అనంతరం బాధితుడు విలేకరులతో మాట్లాడుతూ తన ఆవేదనను వ్యక్తం చేశారు. సామర్లకోట మండలం పవరా గ్రామంలో తమ తండ్రి నుంచి రిజిస్టర్డ్ వీలునామా ద్వారా తనకు ఒక దస్తావేజులో 25 సెంట్లు, మరొక దస్తావేజులో 75 సెంట్లు కలిపి మొత్తం ఎకరం భూమి సంక్రమించిందని పద్మారావు తెలిపారు. ఆ భూమికి ఆనుకుని ఉన్న జడ్పీటీసీ గుబ్బల తులసీకుమార్ భూమిని ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఆక్రమణ యత్నాలపై సామర్లకోట పోలీస్ స్టేషన్‌లో గతంలో ఫిర్యాదు చేయగా, అప్పటి సీఐ తమను పిలిపించి మాట్లాడారని చెప్పారు. అయితే, ఆ తర్వాత తులసీకుమార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు తననే రకరకాల ఇబ్బందులకు గురిచేశారని వాపోయారు. సీఐ ఎందుకు జడ్పీటీసీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారో విచారించగా, సదరు సీఐకి అక్కడ ఎకరం భూమి కొనుగోలు చేసినట్లు తమకు సమాచారం తెలిసిందన్నారు. ఈ కారణంతోనే సీఐ తనకు అన్యాయం చేశారని బాధితుడు పేర్కొన్నారు.?అధికారులు స్పందించి వెంటనే వివాదాస్పద భూమిలో సర్వే నిర్వహించి, తన భూమిని తనకు అప్పగించాలని బాధితుడు కోరారు. అలాగే అక్రమాలకు పాల్పడిన గుబ్బల తులసీకుమార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను వేడుకున్నారు.

# చేదువాడలో తల్లిపాలు వార్షికోత్సవం



కాజులూరు( జి.ఎస్.బి వార్త) ఆగస్టు 5 : కాజులూరు మండలం చేదువాడ సచివాలయం పరిధిలోగల అంగన్వాడీ 95 సెంటర్ నందు నిర్వహించిన తల్లిపాల వారత్సహం నిర్వహించబడినది ఈ కార్యక్రమానికి సిడిపి ఓ శ్రీదేవి పాల్గొన్నారు ఆగస్టు 1 ప్రతిసంవత్సరం తల్లిపాలు వారోత్సవాలు వార్షికోత్సవం ఈ కార్యక్రమంద్వారా తల్లులకు, అవగాహన సదస్సు నిర్వహించారు . తల్లి పాల్విడం వలన తల్లికి బెస్ట్ క్యాన్సర్ వ్యాధి రాదని బిడ్డకు నిధక శక్తి పెరు గుతూందని తల్లి బిట్టల అనుబంధ పెరుగుతుందని చెప్పినారు అకార్యక్రమనికి జి. ఎం ఎస్..కె మెడం హజరైనారు. మహిళలు ఎదురవుతున్న సమస్యలు పై అవగాహన నిర్వహించి అంగన్ ద్వారా అందించే పౌష్టిక ఆహారం గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో కమలాదేవి లక్ష్మి మంగాదేవి భాగ్యవతి చేదువాడ సచ్చివాలయం అంగన్వాడీ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# ఆత్రేయపురం మండలంలోని ర్యాలి గ్రామ సచివాలయాన్ని డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి సందర్శన





ఆత్రేయపురం ( జిఎస్బి వార్త) ఆగస్టు 5 : ఆత్రేయపురం మండలంలోని ర్యాలి గ్రామ సచివాలయాన్ని కొత్తపేట డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కె.సురేష్ కుమార్ సందర్శించి, సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలోని ప్రతి శాఖ ఉద్యోగి పనితీరును సమీక్షించి, సంబంధిత శాఖలకు అవసరమైన సూచనలు చేశారు. ముందుగా ఆరోగ్య శాఖ సిబ్బంది లకు సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తుగా ఫీవర్ సర్వేలు నిర్వహించాలని, గ్రామ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య నియమాల పాటింపు, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగడం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు మరియు పంచాయితీ కార్యదర్శులకు గ్రామంలోని మంచినీటి వాటర్ ట్యాంకుల్లో క్రమం తప్పకుండా క్లోరినేషన్ నిర్వహించాలని, ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం SWPC షెడ్లను సందర్శించి, అక్కడి నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. వర్మీ కంపోస్ట్ తయారీ ప్రక్రియను పరిశీలించి, క్లాప్ మిత్రాలకు మరియు సంబంధిత సిబ్బందికి నిర్వహణపై తగిన సూచనలు చేసి, మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ పి.వి.ఆర్.కె. రాజు,(పూర్తి అదనపు బాధ్యతలు) జిల్లా పంచాయితీ వనరుల కేంద్ర రిసోర్స్ పర్సన్ శ్రీ యు.చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి శ్రీమతి వి. నాగశ్రీ, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

# హైడ్రో లిఫ్ట్ రూపకర్తను సత్కరించిన ఎమ్మెల్యే



అనపర్తి ఆగస్టు 5 ( జి ఎస్ బి వార్త ): అటల్ ఇన్నోవేషన్ మిషన్, కేఎల్ యూనివర్సిటీ, విజయవాడ" సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన హైడ్రో లిఫ్ట్ పరికరం ఆవిష్కర్త, పెదపూడి మండలం కైకవోలు గ్రామానికి చెందిన పంపన శ్రీనివాస్ ఇటీవల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చేతుల మీదుగా ఉత్తమ గ్రాస్‌రూట్ ఇన్నోవేటర్ అవార్డు అందుకున్న సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా యువ ఆవిష్కర్తలు రూపొందిస్తున్న వినూత్న సాంకేతిక పరిజ్ఞానం దేశ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. పంపన శ్రీనివాస్ మరిన్ని వినూత్న ఆవిష్కరణలు చేసి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పంపన శ్రీనివాస్ రూపొందించిన హైడ్రో లిఫ్ట్ పరికరం విద్యుత్, డీజిల్ లేదా మోటారు అవసరం లేకుండా నీటిని ఎత్తైన ప్రాంతాలకు తరలించే ప్రత్యేకత కలిగి ఉందని, ఇది ముఖ్యంగా గిరిజన కొండ ప్రాంతాల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# జనిపెల్లి నరసింహమూర్తికిఘన నివాళులు అర్పించిన- ఐ. పోలవరం మాల మహానాడు సంఘ సభ్యులు



ఐ. పోలవరం ఆగస్ట్ 05( జియస్ బి వార్త) ఐ పోలవరం మండలం కేశనకుర్రు పెదలంక గ్రామస్తులైనా జని పెల్లి నరసింహ మూర్తి ఇటీవల అకాల మరణం చెందారు వారి మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు ఐ పోలవరం మండలం మాల మహానాడు సంఘ సభ్యులు తరపున జనపల్లి మూర్తి కి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు మాల మహానాడు నాయకులు మట్టాగనవీరుడు వడ్డి గౌతమ్ ములపర్తి శ్రీను రేవు శ్రీను సాధనాల బాబురావు మోర్తా చిన్నాకాశి వేణు కుమార్ నేరేడుమిల్లి గౌతమ్ మోకా వెంకట్ తదితరులు జనిపెల్లి నరసింహ మూర్తి కి ఘన నివాళులు అర్పించారు

# చిన్న వయస్సులో వివాహం,గర్భధారణ తో ఆరోగ్య సమస్యలు ఐసీడీఎస్ అవగాహన



కాకినాడ రూరల్ , (జిఎస్ బి వార్త ) : జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో , ఐసీడీఎస్ సూపర్వైజర్ డి. మణి ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ మండలం తమ్మవరం గ్రామంలోని జడ్.పి.హెచ్. పాఠశాలలో బాల్య వివాహాల నివారణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చైల్డ్ హెల్ప్‌లైన్––1098 ఎన్.వి. లక్ష్మి మాట్లాడుతూ, బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండకముందు వివాహం జరిపించడం శిక్షార్హమైన నేరమని తెలిపారు. బాల్య వివాహాల వల్ల విద్యకు అంతరాయం కలగడం, చిన్న వయస్సులో గర్భధారణ, ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులు, భవిష్యత్తు అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. ప్రతి చిన్నారికి విద్య, రక్షణ, ఆరోగ్యం, గౌరవప్రదమైన జీవనం మరియు అభివృద్ధి పొందే హక్కు ఉందని పేర్కొన్నారు. బాలలపై లైంగిక వేధింపులు, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, బాలలపై హింస వంటి అంశాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా యువత పొగాకు, మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఇటువంటి వ్యసనాలు ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం, భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తాయని వివరించారు. పిల్లలపై వేధింపులు, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు లేదా ప్రమాదంలో ఉన్న పిల్లలు ఎక్కడైనా కనిపించిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్––1098కు సమాచారం అందించాలని, సమాజంలోని ప్రతి ఒక్కరూ పిల్లల రక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీమతి డి. మణి మాట్లాడుతూ, ప్రతి బాలబాలిక విద్యను పూర్తి చేసుకొని స్వయం సమృద్ధి సాధించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, విద్య, భద్రతకు కుటుంబ సభ్యులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, చైల్డ్ హెల్ప్ లైన్ వై రాఘవ, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాము నిర్మల జ్యోత్ కి ఉత్తమ కవయత్రి ప్రశంస పత్రం



ఐ. పోలవరం ఆగస్ట్ 05( జియస్ బి వార్త) డా. పాము నిర్మల జ్యోతి కి శ్రీ శ్రీ కళవేదిక వారు170 వ జాతీయ వైభవోఉత్సవాలో భాగంగా విశాఖ క్రాంతి కిరణాలు అనే కార్యక్రమని శుభం ఫంక్షన్ హాలులో విశాఖపట్నం నందు అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో డా. పాము నిర్మలా జ్యోతి ( ప్రముఖ నేత్ర గైనిక్ వైద్యురాలు ఈమె స్వతశీత్ర సమర యోధుయోధుడు పాము రాము మూర్తిమనుమరాలు ఈమె కు శ్రీ శ్రీకళా వేదిక వారు టాప్ 25 కవిత గాను ఉత్తమ కవయిత్రి ప్రశంస పత్రం జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సత్కరించారు పాము నిర్మలా జ్యోతి కి ఉత్తమ కవయిత్రి జ్ఞాపక రావటం పై ఐ.పోలవరం రిటర్డ్ ఉపాధ్యాయుడు ప్రముఖ సోషల్ లిస్ట్ వకపల్లి శాస్త్రి పలువురు నాయకులు అభినందనలు తెలియజేసారు

# ఎమ్మెల్యేదాట్ల సుబ్బరాజు ని మర్యాద పూర్వకంగా కలిసినా డాక్టర్ మహబూబ్ బాషా



ఐ. పోలవరం ఆగస్ట్ 05 (జియస్ బి వార్త)డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు నూతన విద్యాశాఖ అధికారిగా నియమితులైన డాక్టర్ మహబూబ్ బాషా ఈరోజు ముమ్మిడివరంలోని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ మహబూబ్ బాషా దాట్ల సుబ్బరాజు శుభాకాంక్షలు తెలియజేసి, కోనసీమ జిల్లాలో విద్యా ప్రమాణాల అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా విద్యారంగ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వారు పరస్పరం చర్చించుకున్నారు. విద్యాశాఖ చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తెలిపారు.

# డీఎస్సీపై నేడు ఉప్పాడ లో రిలే నిరాహార దీక్ష

యు కొత్తపల్లి ఆగస్టు 5(జి ఎస్ బి వార్త )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిమరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు, జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా సూచన మేరకు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ ఆధ్వర్యంలో డీఎస్సీ విషయంలో జరిగిన అవకతవకలపై గురువారం ఉదయం 9:00 గంటలకు పిఠాపురం నియోజకవర్గం,యు కొత్తపల్లి మండలం ఉప్పాడ రింగ్ రోడ్డు సెంటర్ లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహము వద్ద రిలే నిరాహార దీక్ష శిబిరము నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు పట్టణ,మండల వివిధ అనుబంధ కమిటీ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలని వంగా గీతా విశ్వనాథ్,తెలియచేసారు

# రెండో రోజు గోకవరంలో బంగారు వరలక్ష్మి కానుక సీజన్-4 విశేషా స్పందన

**డ్రాలో గెలిపొందిన 370 మంది మహిళలకు ఉచితంగా వరలక్ష్మి రూపులు పంపిణీ..**



గోకవరం ఆగస్టు 05: జి ఎస్ బి వార్త : గోకవరం- రాజమండ్రి వెళ్లే రహదారిలోని విజయ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో రెండో రోజు బుధవారం సాయంత్రం జరిగిన బంగారు వరలక్ష్మి కానుక సీజన్-4 లక్కీ డ్రా కార్యక్రమానికి మహిళల నుంచి విశేషా స్పందన లభించింది. తొలితగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతులు వరలక్ష్మి దేవి అమ్మవారి పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వాలన చేసి లక్కీ డ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారికి అర్చకులు పూర్ణ కలశంతో ఘన స్వాగతం పలికి, వేదమంత్రాలతో ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మన ధర్మాన్ని పరిరక్షించాలని, మహిళా మూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో, శ్రావణ మాసంలో మహిళలు ఎంతో సంతోషంగా వరలక్ష్మి పండుగను జరుపుకోవాలనే బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమానికి మహిళల నుంచి విశేషా స్పందన లభించిందన్నారు. మహిళాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలను, ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. అనంతరం గోకవరం మండలానికి చెందిన తంటికొండ, రంపయర్రం పాలెం, అచ్చుతాపురం, మల్లవరం, దేవిపట్నం ఆర్.అండ్.ఆర్ కాలనీ, కామరాజు పేట, కొత్తపల్లి, మొల్లేరు, గోపాలపురం ఇటికాయలపల్లి, తిరుమలయపాలెం, ఠాగూర్ పాలెం, జగన్నాధపురం, గుమళ్ళదొడ్డి, గంగంపాలెం, వెదురుపాక, బావోజీపేట, పెంటపల్లి, కృష్ణునిపాలెం, నెల్లిపూడి, రాజుపాలెం, గాదెల పాలెం, వీర్లకపల్లి గ్రామాలకు చెందిన మహిళలకు లక్కీ డ్రా నిర్వహించారు. డ్రాలో గెలిపొందిన 370 మంది మహిళలకు కంబాల శ్రీనివాసరావు, దంపతులు బంగారు వరలక్ష్మి రూపులను ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు....

## బూరుగుపూడిలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ..

కోరుకొండ ఆగస్టు 5 (జి ఎస్ బి వార్త) : డిజిటల్ భూ సర్వే (రీ-సర్వే) పూర్తి చేసుకున్న భూములకు సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం బుధవారం బూరుగుపూడి గ్రామంలో తాసిల్దార్ సునీత నిర్వహించారు. అత్యాధునిక కార్స్ నెట్వర్క్ సాంకేతికత ద్వారా డ్రోన్లు, ఆధునిక పరికరాలతో ల్యాండ్ పార్సెల్ మ్యాప్ ఆధారంగా సరిహద్దులు నిర్ణయించి, పక్కాగా విస్తీర్ణం లెక్కించినట్లు అధికారులు తెలిపారు.

భూముల విస్తీర్ణం వివరాలు:

మొత్తం రీ-సర్వే విస్తీర్ణం: 4,261.73 ఎకరాలు

మేరక (మెట్ట) భూమి: 3,589.56 ఎకరాలు

పల్లము (పల్లం) భూమి: 337.70 ఎకరాలు

ప్రభుత్వ పోరంబోకు భూమి: 334.47 ఎకరాలు

పాస్ పుస్తకాల లెక్కింపు:164 మొత్తం సంఖ్య4,031

నమోదైన మొత్తం రైతులు2,109

పంపిణీ చేసిన పాస్ పుస్తకాలు1,945

పెండింగ్‌లో ఉన్న పాస్ పుస్తకాలు164 ఉమ్మడి (జాయింట్) ఎల్పీఎమ్‌ల పరిష్కారానికి పిలుపు:

మొత్తం 164 మంది రైతులకు సంబంధించిన పాస్ పుస్తకాలు ఇంకా రాకపోవడానికి జాయింట్ ఎల్పీఎమ్ (ఒకే ఖాతాలో ఇద్దరు లేదా ముగ్గురు రైతులు) ఉండటమే కారణమని అధికారులు స్పష్టం చేశారు. బాధితులు పరస్పరం అంగీకారానికి వచ్చి సబ్-డివిజన్‌కు దరఖాస్తు చేసుకుంటే, సర్వే పూర్తి చేసి త్వరలోనే మిగిలిన 164 పుస్తకాలు కూడా ప్రింట్ చేయించి అందజేస్తామని హామీ ఇచ్చారు.

రైతులకు విజ్ఞప్తి: పుస్తకాలు అందుకున్న రైతులందరూ తమ పేరు, ఫోటో, లింగం, విస్తీర్ణం వివరాలను ఒకసారి సరిచూసుకోవాలని తహసీల్దార్ సూచించారు. ఏవైనా తప్పులు ఉంటే 'పర్సనల్ కరెక్షన్ మోడ్యూల్' ద్వారా వెంటనే సరిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, జనసేన నాయకులు అడపా శ్రీనివాస్, వీఆర్వో కే వి వి ఎస్ వర ప్రసాద్, కట్టా సూరిబాబు, చిన్న బుజ్జి, కంటే గణపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ఇంటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమం



అడ్డతీగల,(జిఎస్‌బి వార్త)ఆగస్టు5: అడ్డతీగల మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని అడ్డతీగల మండల టిడిపి పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో డి.భీమవరం, డొక్కపాలెం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డి.భీమవరం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, వాటి ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించి ప్రజలను చైతన్య పరిచారు. అలాగే కూటమి ప్రభుత్వ పాలనలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, తెలుగు దేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జుజ్జివరపు శ్రీనివాస్ చౌదరి,వంకా సతీష్, అడారి నాగబాబు, మాజీ ఎంపీపీ అన్నం సత్తిబాబు,ఎర్రంశెట్టి రత్నకుమారి,కామన బుజ్జి,బటాని వరలక్ష్మి,సత్తిరెడ్డి, ముర్ల సత్యవతి, చెక్కా వెంకటరమణ, సడేల శ్రీనివాస్ రెడ్డి, చెదల రామకృష్ణ, చెక్క అప్పారావు, గొల్లపల్లి చిన్న సత్యనారాయణ, కళ్ళు శ్రీను,కండేపల్లి రామకృష్ణ, పోలురాజు శ్రీనివాసరెడ్డి,చెక్కా వరలక్ష్మి తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 7న అగ్నికుల క్షత్రియ జాతిపిత పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ జయంతి -

రాజమహేంద్రవరం, ఆగస్టు 5: ఏపీ ప్రభుత్వం పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ జయంతిని ప్రతి సంవత్సరం ఆగస్టు 7న రాష్ట్ర అధికారిక వేడుకగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రతి సంవత్సరం ఆగస్టు 7న పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ జయంతిని రాష్ట్ర అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని సచివాలయ శాఖలు, శాఖాధిపతులు, జిల్లా కలెక్టర్లు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ : ఎమ్మెల్యే ఆనందరావు



అమలాపురంఆగస్టు 05 ( జి ఎస్ బి వార్త) : అమలాపురం నియోజకవర్గం, భట్నవిల్లి గ్రామంలో బుధవారం రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. అమలాపురం లిశాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన రైతులకు ఈ నూతన రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేశారు. రైతే రాజు అనే విశ్వాసంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం, వారి ఆస్తులకు శాశ్వత భద్రత కల్పిస్తూ అత్యంత పారదర్శకంగా ఈ ప్రక్రియను చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు.

గత పాలనలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పట్టాదారు పాస్ పుస్తకాలపై తమ స్వంత చిత్రాలను ముద్రించుకుని రైతుల ఆస్తులను తమవిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని ఎమ్మెల్యే ఆనందరావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో లిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లిఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏ రాజకీయ నాయకుని ఫోటో లేకుండా, కేవలం అధికారిక రాజముద్రతోనే ఈ పుస్తకాలను రూపొందించారని స్పష్టం చేశారు. ఇందులో యజమాని ఫోటోతో పాటు భూ సరిహద్దులను స్పష్టంగా తెలిపే డిజిటల్ మ్యాప్, నకిలీలకు తావులేకుండా క్యూఆర్ కోడ్ సాంకేతికతను జోడించి నివాస స్థలాలు, పొలాలు కలిగిన రైతులకు అందజేస్తున్నట్లు వెల్లడించారు. రైతుల ఆస్తులకు సంపూర్ణ రక్షణ కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నూతన పాస్ పుస్తకాలు అందుకున్న రైతుల ముఖాల్లోని సంతోషమే కూటమి సుపరిపాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే ఆనందరావు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఉన్న మిగిలిన భూమి చిక్కులు, రెవెన్యూ సమస్యలను కూడా ప్రాధాన్యతా క్రమంలో త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ధాన్యపాలెం అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల ప్రాముఖ్యతపై సిడిపిఓ ఆధ్వర్యంలో అవగాహన



అడ్డతీగల,(జిఎస్ బి వార్త)ఆగస్టు5: అడ్డతీగల ఐసిడిఎస్ సిడిపివో క్రాంతికుమారి ఆధ్వర్యంలో ధాన్యంపాలెం అంగన్వాడి సెంటర్ లో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ క్రాంతి కుమారి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట లోపే అందించే తొలి పాలు (ముర్రు పాలు) బిడ్డకు మొదటి టీకా లాగా పనిచేస్తాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. శిశువు పుట్టినప్పటి నుండి ఆరు నెలల వయస్సు వరకు నీరు కూడా ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని,తల్లిపాల వలన పిల్లల్లో ఇన్ఫెక్షన్లు, నిమోనియా, విరేచనాలు వంటి వ్యాధులు రాకుండా రక్షణ లభిస్తుందని పౌడర్ పాలు,సీసా పాలు ఇవ్వడం వలన పిల్లల ఆరోగ్యానికి ప్రమాదమని,కేవలం తల్లిపాలు మాత్రమే శ్రేయస్కరమని తల్లులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు స్వర్ణ లత,అరుణలత అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత కోనసీమే లక్ష్యం.

**మాదకద్రవ్యాల నిర్మూలనకు సమష్టి కృషి అవసరమని,యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలి -- జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్.**



అమలాపురం ఆగష్టు 05 : మాదకద్రవ్యాల నిర్మూలనకు సమష్టి కృషి అవసరమని,యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ చాంబర్ నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, విద్య వైద్య ఆరోగ్య రవాణా తదితర శాఖల అధికారులతో కలిసి జిల్లాస్థాయి మాదకద్రవ్యాల నియంత్రణ చర్యలు అంశాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో అన్ని శాఖల అధికారులను మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా 2021 నుంచి ఇప్పటివరకు 105 గంజాయి కేసులు నమోదు చేసి 405 మందిని నిందితులుగా గుర్తించగా, 3,536 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గంజాయి రవాణాకు ఉపయోగించిన 50 వాహనాలను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. సఖినేటిపల్లిలో ఇటీవల ఏడుగురిని అరెస్టు చేసి 4.069 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. జిల్లాలో 10 హాట్‌స్పాట్‌లు, 37 నిర్జన ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలు, డ్రోన్ నిఘాను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. విద్యాసంస్థల పరిసరాల్లో 5,217 కాట్పా కేసులు నమోదు చేసి రూ.4.68 లక్షల జరిమానా విధించినట్లు వెల్లడించారు. డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో భాగంగా 661 ఈగిల్ క్లబ్‌లు ఏర్పాటు చేసి 558 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# అమ్మ భగవాన్ సంస్థ చే సామూహిక సీమంతాలు



సామర్లకోట, ఆగస్టు 5, జి ఎస్ బి వార్త : పరంజ్యోతి అమ్మ భగవాన్ సేవా సంస్థ ఆద్వర్యంలో సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు సీమంతాల కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. గర్భిణీలకు పసుపు, కుంకుమ, గాజులు, చీర వంటి వస్తువులను గర్భిణీలకు అందచేసి వారికి పోషకాహారం అందచేశారు. ఈ సందర్భంగా సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ పుట్టే పిల్లలు మంచిగా అందకరమైన భవిష్యత్తుతో ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో రమణ మూర్తి, కంచర్ల సత్యానందం, అనిత, విజయలక్ష్మి. శ్రీలక్ష్మి, పాలూరు వాణి, కాపుగంటి వాణి, రత్నమాల, ధనలక్ష్మి, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## దొంగతనం చేసి... చిట్టీ రాసి ఆపై జైలుకు !

**కరపలో ముగ్గురు బంగారం దొంగల అరెస్టు**



కరప (జిఎస్ బి వార్త): తెలిసిన వారి ఇంట్లోనే దొంగతనానికి పాల్పడి, ఆ తర్వాత మనసు మార్చుకుని దొంగిలించిన సొత్తును తిరిగి ఇచ్చేసిన ముగ్గురు యువకులు ఆఖరికి పోలీసులకు చిక్కారు. కరప పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కరప మండల పరిధిలోని రామకంచెనగర్ గ్రామానికి చెందిన నామాల గణేష్ కుటుంబ సభ్యులతో కలిసి వ్యాపార నిమిత్తం జూన్ 23న తిరుపతి వెళ్లారు. జులై 18న తిరిగి వచ్చి చూడగా, ఇంటి ప్రధాన ద్వారం తాళంతో పాటు బెడ్‌రూమ్‌లోని లాకర్ పగులగొట్టి ఉంది. అందులోని 67 గ్రాముల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు మరియు ?22,000 నగదును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కరప ఎస్సై టి. సునీత కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. తీరిన పశ్చాత్తాపం.. దొరికిన నిందితులు :

అయితే, ఆగస్టు 1న దొంగలు తాము దొంగిలించిన సొత్తులో కొన్ని బంగారు ఆభరణాలను నామాల గణేష్ ఇంటి గుమ్మం వద్ద పడేసి వెళ్లారు. "తప్పయింది, ఇందులో ?20,000 వాడుకున్నాం" అని ఒక చిట్టీలో రాసి అక్కడ ఉంచారు. రహస్య సమాచారం ఆధారంగా ఆగస్టు 5 (బుధవారం) నాడు గొల్లపాలెం - పెనుగుదురు రోడ్డు మార్గంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ దొంగతనానికి పాల్పడిన రామకంచెనగర్‌కు చెందిన కవిటి ప్రసాద్ (అలియాస్ మాణిక్యం), ముగ్గ నాగేశ్వరరావు (అలియాస్ నాగేష్), బైలుపాటి మహేష్‌లను ఎస్సై సునీత అరెస్టు చేశారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి నేరానికి పాల్పడినట్లు నిందితులు అంగీకరించారు. వారి వద్ద నుంచి మిగిలిన చోరీ సొత్తును రికవరీ చేశారు. కేసులో మొత్తం ?2 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడంతో వారిని కాకినాడ సబ్‌జైలుకు తరలించారు.

## కాకినాడలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ :

**మోడిఫైడ్ సైలెన్సర్లు, సెల్ ఫోన్ డ్రైవింగ్‌పై భారీ జరిమానాలు**



కాకినాడ సిటీ ఆగస్టు 5 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా బాలాజీ చెరువు సెంటర్‌లో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై భారీగా జరిమానాలు విధించడంతో పాటు, రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు విస్తృత అవగాహన కల్పించారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ఎం. కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్-1 ఇన్ స్పెక్టర్ చీ. రమేష్ మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు వాడటం వల్ల వినికిడి సామర్థ్యం దెబ్బతింటుంది. శబ్ద కాలుష్యం 60 డెసిబెల్స్ దాటితే చెవుడు వచ్చే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ట్రిబుల్ రైడింగ్, బైక్ స్టంట్స్ మరియు అతివేగం వల్ల వాహనంపై నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. జీబ్రా లైన్లు లేని ప్రదేశాల్లో రోడ్డు దాటే విధానం, ట్రాఫిక్ సైన్‌బోర్డుల ఉపయోగాలు వివరించారు. ప్రమాద బాధితులకు సకాలంలో సహాయం అందించి ఆసుపత్రికి తరలించే వారికి "గుడ్ సమరిటన్" కింద 25,000 నగదు బహుమతి అందజేస్తారు. రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన తేదీ నుండి ఏడు రోజుల వరకు ?1,50,000 వరకు నగదు రహిత ఉచిత చికిత్స వర్తిస్తుంది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, వాహనదారులు స్వీయ నియంత్రణ పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని ట్రాఫిక్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## పేపర్ మిల్లు కార్మిక సంఘం ఎన్నికలలో విజయం సాధించిన జన సేన కు వై.శ్రీను శుభాకాంక్షలు

రాజమహేంద్రవరం, ఆగస్టు5: ఇటీవల జరిగిన రాజమండ్రి ఆంధ్ర పేపర్ మిల్లు కార్మిక సంఘం గుర్తింపు యూనియన్ ఎన్నికలలో విజయం సాధించిన జన సేన ప్యానెల్ సభ్యులు రాజమహేంద్రవరం కార్పొరేషన్ జన సేన అధ్యక్షుడు వై.శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు వారిని అభినందించారు. ఈ విజయంలో ఉన్న ప్రతి ఒక్కరికీ శుభాభినందనలు తెలిపారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## వరుణ్ తేజ్ కాన్ఫిడెన్స్ వర్కౌట్ అవుతుందా?



మెగా కాంపౌండ్ లో ఇప్పుడు మంచి జోష్ కనిపిస్తోంది. రెండేళ్ల క్రితం వరుసగా రెండు మూడు ఫ్లాపులతో ఫ్యామిలీ అంతా కాస్త డల్ ఫేజ్ చూసిన మాట వాస్తవమే. కానీ ఆ తర్వాత సీన్ పూర్తిగా మారిపోయింది. వరుస సక్సెస్ లతో హీరోలంతా ఫుల్ ట్రాక్ లోకి వచ్చేశారు. మొన్న జరిగిన కొరియన్ కనకరాజు ప్రీ రిలీజ్ ఈవెంట్ లో వరుణ్ తేజ్ చెప్పిన మాటలు ఇప్పుడు వైరల్ గా మారాయి. పవన్ కళ్యాణ్ ఓజీ బాక్సాఫీస్ దగ్గర సాలిడ్ హిట్ కొట్టి ఈ సక్సెస్ ట్రాక్ కు గట్టి పునాది వేసింది. ఆ తర్వాత సంక్రాంతి బరిలో వచ్చిన చిరంజీవి మన శంకర వర ప్రసాద్ థియేటర్లలో కలెక్షన్స్ తో ఊహించని రికార్డులను అందుకుంది. మధ్యలో పవన్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ ఆశించిన స్థాయిలో రిజల్ట్ ఇవ్వకపోయినా ఆ ఇంపాక్ట్ మిగతా సినిమాల మీద పెద్దగా పడలేదు. మెగా హీరోల మార్కెట్ స్ట్రాంగ్ గానే నిలబడింది. రామ్ చరణ్ సినిమా పెద్దితో ఈ సక్సెస్ గ్రాఫ్ మరింత పైకి వెళ్ళింది. ఈ సినిమాలో చరణ్ పెర్ఫార్మన్స్ కు ఆడియన్స్ పూర్తిగా ఫిదా అయ్యారు. ఓపెనింగ్స్ లెక్కలతో పాటు నటుడిగా చరణ్ కు చాలా మంచి పేరు రావడం మెగా ఫ్యాన్స్ కు ఫుల్ కిక్ ఇచ్చింది. ఇలా ఫ్యామిలీలో అందరు హీరోలు బ్యాక్ టు బ్యాక్ పాజిటివ్ గా ఫుల్ ఫామ్ లో ఉండటం విశేషం. ఇదే విషయాన్ని వరుణ్ తేజ్ ఎక్కడా దాచకుండా చాలా ఓపెన్ గా ఒప్పుకున్నాడు. వాళ్ళ రేంజ్ లో కాకపోయినా తనదైన స్టైల్ లో ఆ సక్సెస్ ట్రాక్ ను కంటిన్యూ చేస్తానని చాలా కాన్ఫిడెంట్ గా చెప్తున్నాడు. తనకంటూ ఒక సెపరేట్ ఇమేజ్ సెట్ చేసుకున్న వరుణ్ ఎప్పటిలాగే ఒక కొత్త కాన్సెప్ట్ తో రాబోతున్నాడు. ఫ్యామిలీ హిట్ సెంటిమెంట్ ను తాను కూడా ఈసారి కచ్చితంగా రిపీట్ చేయాలని గట్టిగా ఫిక్స్ అయ్యాడు. కొరియన్ కనకరాజు కంటెంట్ మీద వరుణ్ కు ఉన్న నమ్మకం మామూలుగా లేదు. రిలీజ్ కు ఒకరోజు ముందే ధైర్యంగా ప్రీమియర్స్ వేయడానికి రెడీ అయ్యారు అంటే సినిమా ఔట్ పుట్ మీద టీమ్ కు ఎంత గ్రిప్ ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. హారర్ కామెడీ జానర్ లో వస్తున్న ఈ సినిమా జెన్ జీ ఆడియన్స్ కు కనెక్ట్ అయితే మాత్రం సాలిడ్ ఓపెనింగ్స్ రావచ్చు. ఎలాంటి ఓవర్ హైప్ కు పోకుండా చాలా బ్యాలెన్స్ గా ప్రమోషన్స్ చేసుకుంటూ వస్తున్న ఈ టీమ్ ప్రాక్టికల్ గానే అడుగులు వేస్తోంది. వరుణ్ తేజ్ చెప్పినట్లు మెగా సక్సెస్ ఫ్లోను కొరియన్ కనకరాజు ముందుకు తీసుకెళ్తుందా లేదా అనేది మరో కొన్ని గంటల్లోనే తేలిపోతుంది. ప్రీమియర్స్ తోనే సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే మాత్రం మెగా ఫ్యామిలీ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ చేరినట్లే అనుకోవాలి.

## అగ్ర నటితో డేటింగ్‌పై నిజాలు చెప్పిన స్టార్ క్రికెటర్!



బాలీవుడ్ నటి ప్రీతి జింతా సహా ఇతర నటీమణులతో ఎఫైర్ సాగించాడంటూ సాగిన ప్రచారంపై ఇప్పుడు మాజీ ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ బ్రెట్ లీ క్లారిటీ ఇచ్చారు. ఈ ఊహాగానాలన్నీ పూర్తిగా నిరాధారమైనవని ఆయన తోసిపుచ్చారు. తాను ఏనాడూ ఏ బాలీవుడ్ నటితోనూ డేటింగ్ చేయలేదని లీ స్పష్టం చేశారు. నిజం ఏంటో తనకు ఎల్లప్పుడూ తెలుసు కాబట్టి ఇలాంటి పుకార్లు తనను ఏనాడూ ప్రభావితం చేయలేదని తెలిపారు. ప్రీతి జింటా గురించి బ్రెట్ లీ మాట్లాడుతూ.. ఆమెను ఒక మంచి స్నేహితురాలని వర్ణించారు. ప్రీతి మేధస్సును, తెలివితేటలను ప్రశంసించడమే కాకుండా.. ఆమెపై తనకు ఎప్పటికీ అపారమైన గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఆరంభంలో కింగ్స్ ఎలెవెన్ పంజాబ్ జట్టుకు బ్రెట్ లీ ప్రాతినిధ్యం వహించగా... ఆ జట్టుకు ప్రీతి జింటా సహ యజమానిగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ మ్యాచ్‌లలో వీరిద్దరూ కలిసి కనిపించడంతో వీరిద్దరి మధ్య ఏదో ఉందంటూ ఆ కాలంలో మీడియాలో, సోషల్ మీడియాలో అనేక కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. మైదానంలో జట్టును ఉత్సాహపరిచే క్రమంలో వీరిద్దరి స్నేహబంధం అనేక రకాల రూమర్లకు దారితీసింది. అయితే ఆ సమయమంతా తాము కేవలం మైదానానికే పరిమితమైన ఒక వృత్తిపరమైన, చక్కని స్నేహబంధాన్ని మాత్రమే కొనసాగించామని లీ స్పష్టం చేశారు. ఇన్‌స్టాగ్రామ్ సహా ఇతర సోషల్ మీడియా లలో ఈ సమాచారం వైరల్ కావడంతో క్రీడాభిమానులు, సినీ ప్రేక్షకుల నుండి విపరీతమైన స్పందన లభించింది. చాలా కాలంగా నలుగుతున్న ఈ పుకార్లపై బ్రెట్ లీ స్వయంగా క్లారిటీ ఇవ్వడంతో అభిమానులు ఆయన వ్యాఖ్యలపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొందరు యూజర్లు వీరిద్దరి కాంబినేషన్ చూడటానికి చాలా బాగుండేదని వ్యాఖ్యానించగా... , మరికొందరు నిజం చెప్పినందుకు లీని అభినందించారు. క్రీడా ప్రపంచం, బాలీవుడ్ పరిశ్రమల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ మీడియా దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటాయి. చాలా సందర్భాల్లో ఇలాంటి అనుబంధాలు నిజమైన దాంపత్య బంధాలుగా మారినా.. కొన్నిసార్లు కేవలం స్నేహాన్ని కూడా పుకార్లుగా మార్చడం జరుగుతుంటుంది. బ్రెట్ లీ ఇచ్చిన ఈ వివరణతో ప్రీతి జింటాతో అతడికి ఉన్నది కేవలం గౌరవప్రదమైన స్నేహం మాత్రమేనని రుజువైంది. ముంబైలో పర్యటిస్తున్న బ్రెట్ లీ.. మీడియాతో మాట్లాడుతూ పైవిధంగా స్పందించారు.

## రామాయణం రిలీజ్ వేళ.. హాట్ టాపిక్‌గా మారిన పాత రచ్చ!



బాలీవుడ్ -రామాయణం- రిలీజ్ కు సమయం ఆసన్నమవుతోంది. రెండు భాగాలుగా నితీష్ తివారీ తెరకెక్కిస్తోన్న మొదటి రామాయణం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో సినిమాలో పాత్రలు ఎలా ఉంటాయి? రామాయణాన్ని ఎంత వరకూ డ్రెమటైజ్ చేసి ఉంటారు? నితీష్ రామాయణాన్ని ఎలాంటి కోణంలో చూపించబోతున్నారు? ఇలా రకరకాల డిస్కషన్స్ నెట్టింట జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గతంలో రామాయణం ఆధారంగా తెరకెక్కిన చిత్రాలు వాటి వివాదాలు మళ్లీ సోషల్ మీడియాలో చర్చకొస్తున్నాయి. ఇతిహాసమైన రామాయణం ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సినిమాలు, యానిమేషన్ చిత్రాలు తెరకెక్కాయి. అయితే వీటిలో కొన్ని చిత్రాలు ఊహించని రీతిలో తీవ్ర వివాదాలకు కేంద్ర బిందువుగానూ మారాయి. తాజాగా సోషల్ మీడియాలో -సీతా సింగ్స్ ది బ్లూస్- అనే అమెరికన్ ఫెమినిస్ట్ యానిమేషన్ సినిమా మరోసారి సోషల్ మీడియాలో చర్చనీ యాంశంగా మారింది. భారతీయ పురాణాన్ని ఒక విదేశీ మహిళా దర్శకురాలు పూర్తిగా భిన్నమైన పద్ధతిలో తెరకెక్కించడం పట్ల నెట్టింట పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అమెరికన్ యానిమేటర్ నినా పాలే దర్శకత్వంలో ఏకంగా 2008లోనే విడుదలైన ఈ చిత్రం అప్పట్లోనే పెను వివాదాలను సృష్టించింది. రామాయణాన్ని సీతాదేవి దృక్పథం నుంచి ఫెమినిస్ట్ కోణంలో ఆవిష్కరించే ప్రయత్నం చేసిన పురాణ గాథను, ఆధునిక బ్రేకప్ కథతో ముడిపెట్టారు. ఈ యానిమేషన్ మూవీ భారతీయ సంప్రదాయాలను, హిందూ దేవతలను కించపరిచే విధంగా ఉందనే విమర్శలను ఎదుర్కొంది. సినిమాలోని కొన్ని సన్నివేశాలు, హాస్య ధోరణి పట్ల సాంప్రదాయవాదులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ తర్వాత కొన్ని సంవత్సరాలకు మళ్లీ ప్రభాస్ హీరోగా రిలీజ్ అయిన -ఆదిపురుష్- చిత్రం కూడా రామాయణాన్ని వక్రీకరించిందంటూ దేశవ్యాప్తంగా సంచలనమైన సంగతి తెలిసిందే. అయితే -ఆదిపురుష్- పై వచ్చిన విమర్శల కంటే అమెరికన్ యానిమేషన్ చిత్రం మరింత వివాదాస్పదమైందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హిందూ ఇతిహాసాలను పాశ్చాత్య కోణంలోకి మార్చి వాటిని సెటైరికల్ పద్ధతిలో ప్రదర్శించడం పట్ల మతపరమైన సంఘాల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. చిత్రంలో సీతాదేవి పాత్రను ఆధునిక మహిళల కష్టాలతో పోల్చుతూ చూపించిన తీరుపై భిన్న స్పందనలు వచ్చాయి. ఒక వర్గం దీనిని సృజనాత్మక స్వేచ్ఛగా సమర్ధించినా? మెజారిటీ ప్రేక్షకులు .. సాంప్రదాయవాదులు మాత్రం పురాణ పాత్రలను అగౌరవపరచడమేనని బలంగా వాదించారు. ముఖ్యంగా రామచంద్రుడి పాత్రను చిత్రించిన విధానంపై పెద్ద ఎత్తున అప్పట్లో నిరసనలు చెలరేగాయి. కళాత్మకంగా యానిమేషన్ చిత్రం ప్రశంసలు అందుకున్నా? సాంస్కృతిక సున్నితత్వం విషయానికి వచ్చేసరికి తీవ్ర విమర్శల పాలైంది. ఏ దేశ సంస్కృతికైనా? వారి ఇతిహాసాలకైనా? ఒక పవిత్రత ఉంటుందని దానిని ప్రయో గాత్మక ప్రయోజనాల కోసం వక్రీకరించడం సరైన పద్ధతి కాదని మేధావులు అభిప్రాయపడ్డారు. ఈ సినిమా చుట్టూ జరిగిన వివాదాలు పాశ్చాత్య దేశాలలో పురాణాలపై ఉన్న అవగాహన లోపాలను కూడా ఎత్తిచూపాయి. మొత్తానికి మూడేళ్ల క్రితం రిలీజ్ అయిన -అదిపురుష్- కంటే? దశాబ్దంన్నర క్రితం రిలీజ్ అయిన -సీతా సింగ్స్ ది బ్లూస్- వివాదం నెట్టింట ట్రెండింగ్ లో కి రావడం ఆసక్తికరం. మరి నితీష్ తివారీ రామాయణం రిలీజ్ అంతా సాఫీగా ఉంటుందా? వివాదాలు తెచ్చి పెడుతుందా? అన్నది చూడాలి.




## శోభన్ బాబు, కృష్ణ.. ఇద్దరూ కరెక్టే! మురళీమోహన్ విశ్లేషణ



తెలుగు చిత్రసీమలో నటులకు, నిర్మాతలకు ఉండే ఆర్థిక సంబంధాలు.. క్రమశిక్షణ.. సినిమా నిర్మాణంలో భాగస్వాముల పాత్రలపై అగ్ర నటుడు మురళీ మోహన్ తన అనుభవాలను ఒక ఛానెల్ ఇంటర్వ్యూలో షేర్ చేసారు. ముఖ్యంగా శోభన్ బాబు, సూపర్‌స్టార్ కృష్ణల పనితీరును పోలుస్తూ... నాటి సినీ పరిశ్రమలోని ఆర్థికపరమైన సంస్కృతిని విశ్లేషించారు. శోభన్ బాబు తన రెమ్యునరేషన్ విషయంలో ఎంతో నిక్కచ్చిగా ఉండేవారని... సమయానికి డబ్బులు చెల్లించకపోతే షూటింగ్‌లకు హాజరయ్యేవారు కాదని ప్రచారంలో ఉన్న విషయాలను ఆయన ప్రస్తావించారు. శోభన్ బాబు అంత కఠినంగా ఉండటానికి వెనుక ఉన్న ప్రధాన కారణం ఆయన ఆర్థిక ప్రణాళికేనని మురళీ మోహన్ వివరించారు. ఒక సినిమా ఒప్పుకున్నప్పుడు వచ్చే పారితోషికాన్ని ఎక్కడ, ఎలా పెట్టుబడి పెట్టాలి? ఏ నెలలో ఎంత ఆదాయం వస్తుంది? భూముల్లో ఎలా ఇన్వెస్ట్ చేయాలి? అనే విషయాలపై ఆయన స్పష్టమైన నోట్‌బుక్ ప్లానింగ్ కలిగి ఉండేవారు. తాను కట్టాల్సిన ఇన్‌స్టాల్‌మెంట్లు సమయానికి చెల్లించాల్సి రావడం వల్లే... నిర్మాతల నుంచి క్రమం తప్పకుండా డబ్బులు తీసుకోవాల్సి వచ్చిందని... అంతే తప్ప ఆయనకి క్యారెక్టర్ పై శ్రద్ధ లేక కాదని స్పష్టం చేశారు. మరోవైపు సూపర్‌స్టార్ కృష్ణ విషయంలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉండేదని గుర్తు చేసుకున్నారు. కృష్ణ గారు నిర్మాతల విషయంలో ఎంతో ఉదార స్వభావంతో ఉండే వారని.. పారితోషికం విషయంలో ఎన్నడూ ఒత్తిడి తెచ్చేవారు కాదని తెలిపారు. పరిశ్రమలో నిర్మాతల కష్టాలను అర్థం చేసుకునే విషయంలో కృష్ణ గారి తర్వాతే ఎవరైనా అని కొనియాడారు. నాటి నటులందరికీ కృష్ణ గారే ఒక ఆదర్శంగా నిలిచారని... ఆయన మార్గమే అందరికీ స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. వ్యాపార నేపథ్యం నుండి వచ్చిన వ్యక్తిగా తాను నిర్మాత పడే కష్టాలను... ఫైనాన్స్ తెచ్చే ఒత్తిళ్లను పూర్తిస్థాయిలో అర్థం చేసుకున్నానని మురళీ మోహన్ తెలిపారు. సినిమా నిర్మాణంలో మొదట కోట్ల రూపాయలు ఖర్చు పెట్టేది నిర్మాత మాత్రమేనని... ఆఖరున మిగిలిన చిల్లర ఏరుకునేది కూడా వాళ్లేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ లాభాలు వస్తేనే మరొక సినిమా తీసే అవకాశం నిర్మాతకు ఉంటుందని... అందుకే తాను ఎల్లప్పుడూ నిర్మాత సంక్షేమాన్ని కోరుకునే -నిర్మాతల హీరో-గా నిలిచానని స్పష్టం చేశారు. తాను ఏ రోజూ --డబ్బులు ఇస్తేనే షూటింగ్‌కి వస్తాను-- అని ఏ నిర్మాతతోనూ అనలేదని.. వారు ఎంత ఇస్తే అంత తీసుకుని సహకరించానని మురళీ మోహన్ వెల్లడించారు. తన సహచర విద్యార్థి, మిత్రుడు అయిన కృష్ణ గారి ప్రభావం తనపై ఎంతగానో ఉందని గుర్తు చేసుకున్నారు. నటులు కేవలం తమ సంపాదన పైనే కాకుండా... పరిశ్రమను నిలబెట్టే నిర్మాతల శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకున్నప్పుడే చిత్రసీమ ఆరోగ్యకరంగా ఎదుగుతుందని ఈ విశ్లేషణ ద్వారా స్పష్టమవుతోంది. అయితే పారితోషికం విషయంలో నిక్కచ్చిగా ఉండే శోభన్ బాబు గారి విషయంలో నెగెటివ్ ప్రచారం సాగి ఉండొచ్చు కానీ.. ఆయన పెట్టుబడి ప్రణాళిక, ఆలోచనా విధానం వందశాతం సరైనదేనని మురళీమోహన్ అంగీకరించేవారన్న విషయం కూడా గుర్తుంచుకోవాలి.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Odisha Upgrades ODRAF into State Disaster Response Force, Adds 10 New Units



Bhubaneswar: In a major move to further strengthen its disaster management architecture, the Odisha government has decided to upgrade the Odisha Disaster Rapid Action Force (ODRAF) into the State Disaster Response Force (SDRF), reinforcing the state's preparedness to tackle natural calamities and other emergencies. The decision was taken on Tuesday at a high-level review meeting on disaster preparedness and management, chaired by Revenue and Disaster Management Minister Suresh Pujari. Senior officials of the department, disaster management authorities and other stakeholders participated in the meeting, where the state's preparedness for the upcoming disaster seasons and long-term capacity-building measures were reviewed. With this decision, the specialised ODRAF will be officially redesignated as the State Disaster Response Force and will operate under a revised institutional framework with expanded responsibilities, improved operational capabilities and enhanced deployment mechanisms. To facilitate the transition, the government will formulate a comprehensive Standard Operating Procedure (SOP) outlining the force's command structure, deployment protocols, coordination with district administrations and emergency response agencies, as well as its role in rescue, relief and post-disaster operations.

As part of the expansion, the government has approved the creation of 10 additional SDRF units, increasing the total strength from 20 to 30 units across the state. The expansion is aimed at ensuring quicker mobilisation of personnel and equipment, particularly in disaster-prone coastal, riverine and interior districts. The state also plans to significantly augment the force's manpower, modern rescue equipment, communication systems, transport facilities and specialised training. The enhanced force will be equipped to respond more effectively to cyclones, floods, lightning incidents, landslides, earthquakes, industrial accidents and other emergencies. Officials said the move is intended to align Odisha's disaster response mechanism more closely with national disaster management standards while building a stronger state-level institutional framework capable of addressing increasingly complex climate-related disasters. Odisha is widely regarded as one of India's leading states in disaster preparedness and emergency response. Over the past two decades, it has earned national and international recognition for its efficient handling of severe cyclones, including large-scale evacuations, early warning dissemination and community-based disaster preparedness initiatives that have substantially reduced casualties. The conversion of ODRAF into the State Disaster Response Force is expected to further enhance the state's disaster resilience by enabling faster response, improved inter-agency coordination and better utilisation of resources during emergencies.

## Heavy Rains Continue to Lash Kerala, More People Shifted to Relief Camps



Thiruvananthapuram: Heavy rains continued to batter several parts of Kerala on Wednesday, causing widespread waterlogging and inundation of roads. More relief camps have been opened and people from low-lying areas were evacuated, authorities said. The southern districts of Pathanamthitta, Alappuzha and Kottayam continued to bear the brunt of the rain fury, with incessant showers and overcast skies disrupting normal life. People, including the elderly, women and children, were seen wading through knee-deep water in several inundated areas of these districts. As floodwaters were yet to recede from most low-lying areas and many houses remained waterlogged, more residents continued to be shifted to relief camps. Local authorities said additional relief camps have been opened to accommodate those evacuated as the downpour persisted.

Several parts of northern districts, including high range areas of Kozhikode and Kannur also received widespread rains. The India Meteorological Department (IMD) forecast heavy rainfall accompanied by surface wind speeds of up to 40 kmph at isolated places in Alappuzha and Kottayam districts during the morning hours. Moderate rainfall accompanied by winds reaching up to 40 kmph was also likely at isolated places in Kollam, Pathanamthitta, Idukki and Ernakulam during the same period, it said. According to the IMD, Panathur in Kasaragod district recorded the highest rainfall in the state between 3 am on August 4 and midnight on August 5, receiving 84 mm of rain, while Cheruvanchery in Kannur district received 61 mm during the same period. The Indian National Centre for Ocean Information Services (INCOIS) warned of rough sea conditions and high waves ranging from 1.1 to 1.4 metres along the coasts of Thiruvananthapuram (Kappil to Pozhiyoor), Kollam (Alappad to Edava) and Alappuzha (Chellanam to Azhikkal Jetty) from 5.30 am on Wednesday till 11.30 pm on Thursday due to the 'Kallakkadal' phenomenon.

It also forecast waves of 1.2 to 1.6 metres along the Kanyakumari coast till 2.30 pm on Thursday. In view of the alert, the Kerala Disaster Management Authority (KSDMA) advised fishermen and coastal residents to remain vigilant, avoid beaches and all tourism-related activities there until the INCOIS warning is withdrawn, and exercise caution against possible coastal erosion. As the rain continues, the KSDMA urged people living in landslide, mudslide and flash flood-prone hilly regions to shift to safer locations during daytime itself. It also advised residents of low-lying areas that are prone to flooding to move to relief camps after assessing the local situation. People were advised against crossing or entering rivers and other waterbodies for bathing, fishing or any other purpose during the heavy rains. The authority urged the public to avoid all non-essential travel during periods of intense rainfall and refrain from visiting waterfalls, reservoirs and hilly tourist destinations until the weather warning is withdrawn. It also advised motorists to exercise caution while travelling along roads near waterbodies and stretches undergoing repair work, warning of an increased risk of road accidents during heavy rain. People were also advised against gathering on bridges over rivers or waterbodies for sightseeing or taking selfies, while night travel to hilly regions should be completely avoided. The authority warned of accidents caused by uprooted trees and damaged electric posts due to strong winds. Meanwhile, educational institutions in 10 districts -- Idukki, Kottayam, Pathanamthitta, Kasaragod, Alappuzha, Wayanad, Kannur, Kozhikode, Ernakulam, and Thrissur -- remained closed on Wednesday following the heavy rainfall.

## Nitish Meets Modi After BJP Defeat in Bankipur Poll



New Delhi:JD(U) chief and former chief minister Nitish Kumar met Prime Minister Narendra Modi on Tuesday at his office in the Parliament House complex, which he described as a “courtesy call”. The meeting comes a day after the BJP faced an embarrassing defeat in Bihar’s Bankipur bypoll, where Jan Suraaj Party (JSP) founder Prashant Kishor, in his electoral debut, defeated the BJP in its stronghold by more than 18,000 votes. The NDA described the Bankipur Assembly bypoll results as "contrary to expectations"; the BJP ordered a review.

"Rajya Sabha MP Shri @NitishKumar Ji met PM @narendramodi earlier today," the Prime Minister's Office said in a post on X. The chief said he paid a courtesy call on the Prime Minister. Kumar, a Rajya Sabha MP, was accompanied by JD(U) leaders and Union minister Rajiv Ranjan Singh and Rajya Sabha MP and national working president Sanjay Kumar Jha during his meeting with the Prime Minister. While the BJP’s top brass has sought a detailed report regarding the debacle from its Bihar unit, there is rumbling in the party after the bypoll loss. Some in the BJP are blaming "complacency"; others are citing "arrogance" among the state leaders as the reason behind the breach of the party's "bastion". There is also a view within the party that the election managers “did not take the bypoll seriously.” The Bankipur byelection was the first major test for the saffron party after it got its first chief minister in Bihar, where Kumar was at the helm for over two decades. A section within the BJP feels that the leadership’s “choice of its first CM” to succeed Kumar was also one of the reasons for the loss. A section within the BJP also sees the mandate as a disapproval of CM Samrat Choudhary's leadership. Choudhary succeeded Kumar in April after the former was nominated to the Upper House of Parliament. JD(U) MLA and strongman Anant Singh blamed the leadership change for the loss and maintained that result could have been different if Kumar had remained the chief minister. After the bypoll defeat, questions are also being raised over the candidate selection by the party leadership in a constituency with a sizeable youth vote. BJP had fielded Neeraj Kumar Sinha after its earlier candidate Abhishek Kumar withdrew from the electoral battle a day after the party announced his candidature. This also boosted Kishor’s chances as the JSP made it their campaigning issue.

## Opposition Protest Disrupts Parliament; LS, RS Adjourned



Parliament witnessed repeated disruptions on Wednesday as Opposition MPs protested against Union Home Minister Amit Shah, forcing the Lok Sabha to adjourn till 2 pm and the Rajya Sabha till 12 noon. Ahead of the proceedings, Opposition leaders, including Rahul Gandhi, Mallikarjun Kharge, Priyanka Gandhi Vadra and other INDIA bloc MPs, marched from the Gandhi statue at Prerna Sthal to Makar Dwar within the Parliament complex. They raised slogans over the alleged police action against CJP protesters on July 20, the alleged embezzlement of Ayodhya Ram Temple donations, and other issues, including police action against students.

Despite the disruptions, the Lok Sabha's revised agenda includes The Bankers' Books Evidence Bill, 2026 and The Taxation and Other Laws (Amendment) Bill, 2026 for consideration and passing. Union Finance Minister Nirmala Sitharaman will move both Bills, along with amendments related to banking evidence, taxation and payment systems. The House is also scheduled to consider a statutory resolution moved by NK Premachandran and Sougata Ray seeking disapproval of the Income-tax (Amendment) Ordinance, 2026. Congress MPs Manish Tewari and Manickam Tagore have submitted adjournment motions seeking discussions on a new anti-defection law and the alleged police action during the July 20 student protest at Jantar Mantar. Tagore has also demanded a statement from Amit Shah, a judicial inquiry into the incident, and withdrawal of FIRs registered against students.

## ఎల్ నీనో స్థితిలో వరి సాగు పై అవగాహన




యు కొత్తపల్లి ఆగస్టు 5( జి ఎస్ బి వార్త )కొత్తపల్లి మండలం రమణక్కపేట లో వ్యవసాయం పై ఎల్నినో ప్రభావం అనే అంశం పైబుధవారం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సీతారామ శర్మ రైతు లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం వలన వర్షాలు అతివృష్టి మరియు అనవృష్టి గా ఉంటాయని కాబట్టి రైతులు వ్యవసాయం లో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వరి లో భుసార పరీక్షల ఆధారంగా ఎరువులు వేసుకోవాలని సూచించారు. ఎకరా కు నత్రజని 34 కేజీలు, భాస్వరం 24 కేజీలు మరియు పోటాష్ 24 కేజీలు మోతాదు లో వేసుకోవాలని తెలియజేశారు. ఏరువాక కేంద్రం మరియొక శాస్త్రవేత్త డాక్టర్ సుజాత గారు వరి లో కలుపు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో రమణక్కపేట నీటి సంఘం అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు. రైతు లకు సాగు నీటి అవస్య కతను తెలియజేస్తూ రైతు లందరు తప్పనిసరిగా పంటల బీమా చేయించు కోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి జోగిరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు శివ కుమార్ మరియు రమణక్కపేట రైతులు పాల్గొన్నారు.

## నేడే కోరుకొండలో బంగారు వరలక్ష్మి కానుక -4 లక్కీడ్రా కార్యక్రమం...



కోరుకొండ ఆగస్టు 5 (జి ఎస్ బి వార్త): బంగారు వరలక్ష్మి కానుక-4 లక్కీ డ్రా కార్యక్రమం ఆగస్టు 6 గురువారం కోరుకొండ గ్రామం సుబ్రహ్మణ్యస్వామి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా భక్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో గత మూడు సంవత్సరాలు నుంచి బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా బంగారు వరలక్ష్మి కనుక -4 శ్రీకారం చుట్టామన్నారు. ఈ నెల 6వ తేదీన ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5:00 వరకు కోరుకొండ గ్రామానికి సంబంధించి లక్కీడ్రా కార్యక్రమం నిర్వహించి, గెలుపొందిన మహిళామూర్తులకు వరలక్ష్మి రూపులను ఉచితంగా అందజేస్తామన్నారు. 7, 8 తేదీల్లో కోరుకొండ మండలం గ్రామాలకు లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందన్నారు. 2023 సంవత్సరంలో శ్రావణమాసంలో వరలక్ష్మి వ్రతం చేసుకొనే మహిళల కోసం ఈ బంగారు వరలక్ష్మి కానుకను మహిళల ముందుకు తీసుకువచ్చానని వెల్లడించారు. ఈ కార్యక్రమం ఎంతో విజయవంతం కావడంతో ఈ ఏడాది కూడా ప్రారంభిస్తున్నామన్నారు. ఈ బంగారు వరలక్ష్మి లక్కీ డ్రాలో కులమతాలకు అతీతంగా ముస్లిం, క్రిస్టియన్లకు బంగారు రూపులు ఇవ్వడం జరిగిందన్నారు. గత ఏడాది లక్కీ డ్రాలో గెలవక పోయిన కూడ కొంత మంది ముస్లిం మహిళలకు బంగారు వరలక్ష్మి రూపులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉద్యోగులు రాజబాష ను ఉపయోగించాలి



సామర్లకోట, ఆగస్టు 5, జి ఎస్ బి వార్త : సామర్లకోట రైల్వే స్టేషన్లో స్టేషన్ మేనేజర్ ఎం రమేష్ ఆధ్వర్యంలో రాజభాష (హిందీ) సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి విజయవాడ నుండి ప్రధాన రాజభాష అధికారి హేమంత్ వాడేకర్ విచ్చేసి పాల్గొన్నారు. ఈ సమావేశం లో మాతృభాషతో పాటు హిందీ ని కూడా ఉపయోగించాలని, హిందీ లో మాట్లాడటం, అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు రాజ భాషను కూడా ఉపయోగించాలని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ రాజ భాషకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఈ సమావేశం లో కోరారు. ఈ కార్యక్రమానికి హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణి , సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (వర్క్స్) రత్నాకర్ చందు, డిప్యూటీ సిటీఐ చైతన్య , ఆర్పీ ఎఫ్ సీఐ మధు, చీఫ్ బుకింగ్ సూపర్వైజర్ ప్రకాష్, చీఫ్ రిజర్వేషన్ సూపర్వైజర్ రాజు, చీఫ్ గూడ్స్ సూపర్వైజర్ దుర్గారావు, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (టెలికామ్) రామక్రిష్ణ, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ మోహన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణ పనులు పరిశీలించిన ఆర్డీవో

గోకవరం ఆగస్టు 05 జి.ఎస్.బి వార్త : ఏజెన్సీ ముఖద్వారం అయినా గోకవరంలోని ఊర కాలవపై నూతనంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను రాజమండ్రి ఆర్డీవో కే శివరాయుడు స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా వంతెన నిర్మాణం ఏ విధంగా జరుగుచున్నదని ఆయన ఇంజనీరింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు వంతెన నిర్మాణం వల్ల ప్రయాణికులకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని ఆయన ఇంజనీరింగ్ సిబ్బందికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పి రామకృష్ణ ఎండిఓ గోవిందు మరియు ఇంజనీరింగ్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు



## 6 నుండి సీపీఐ పాదయాత్రలు ప్రారంభం

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు



సామర్లకోట, ఆగస్ట్ 5, జి ఎస్ బి వార్త : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కార్మిక, రైతు, యువత ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని, మోదీ విధానాలును తిప్పి కొట్టేందుకు ఈ నెల 6 నుంచి 13 వ తేదీ వరకు దేశవ్యాప్తంగా సీపీఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో పాదయాత్రలు నిర్వహిస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు అన్నారు. బుధవారం సీపీఐ పాదయాత్రలు విజయవంతశీ చేయాలని కోరుతూ సామర్లకోట పట్టణంలో పిఠాపురం రోడ్డు లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ "మార్పు రావాలి--మార్పు అనివార్యం" నినాదంతో ఆగస్టు 6 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో పాదయాత్రలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో మహా ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, రైతులకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) హామీ కల్పించాలని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆయన ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడంలో కూడా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ముందు రాష్ట్ర హక్కులను సాధించడంలో విఫలమైందన్నారు. ప్రత్యేక హోదా, కేంద్ర నిధులు, కేజీ బేసిన్ సహజ వాయువు, చమురు వనరుల్లో రాష్ట్రానికి 50 శాతం వాటా సాధించాలని కోరారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేశారని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని, ప్రజలు ఉద్యమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, విదేశాల్లోని నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామని ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. నోట్ల రద్దు నిర్ణయంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కార్మికుల ఎనిమిది గంటల పనిదినాన్ని 12 గంటలకు పెంచే చర్యలు కార్మిక హక్కులపై దాడిగా అభివర్ణించిన ఆయన, మహిళలపై పెరుగుతున్న దాడులను అరికట్టడంలో కూడా కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సెప్టెంబరు 1న నిర్వహించే 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా లో పాదయాత్రలు 8 రోజులు జరుగుతున్నాయని ముగింపు బహిరంగ సభ సామర్లకోటలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెదిరెడ్ల సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా ప్రెసిడెంట్ కశింకోట కిషోర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బొత్స శ్రీను, ఏఐటీయూసీ నాయకులు కె ఆనందరావు, సీపీఐ నాయకులు అర్జునరావు, మహిళా సమాఖ్య నాయకురాలు ఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వంతో వివాదాలకు వేగవంతమైన పరిష్కారం...!




పెద్దాపురం, ఆగస్టు 5, జి ఎస్ బి వార్త : మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలకు వేగవంతమైన పరిష్కారం లభిస్తుందని పెద్దాపురం ఏడవ అదనపు జిల్లా జడ్జి ఎన్ సరస్వతి అన్నారు. పెద్దాపురం కోర్టు ప్రాంగణంలో ఒక్క కిలోమీటర్ వాక్, బైక్ ర్యాలీ హైకోర్టు, జిల్లా కోర్టుల ఆదేశానుసారం బుధవారం నిర్వహించారు. పెద్దాపురం 7వ అదనపు జిల్లా జడ్జి సరస్వతి ఆధ్వర్యంలో "మధ్యవర్తిత్వం (మీడియేషన్) 3.0" వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఈరోజు పెద్దాపురం కోర్టు ఆవరణ నుండి 1కె వాక్, బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న సభ్యులందరూ "ప్రజలు లిటిగేషన్ వదిలి మధ్యవర్తిత్వాన్ని అనుసరించాలని", "రాజీ మార్గమే రాజ మార్గము" అనే నినాదాలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సరస్వతి మాట్లాడుతూ ప్రత్యామ్నాయ వివాద పరిష్కార మార్గాలలో మధ్యవర్తిత్వం (మీడియేషన్) అనేది అత్యంత ప్రధానమైనదన్నారు. దీని ద్వారా వివాదాలను పరిష్కరించుకోవడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా తక్కువ ఖర్చు, సామరస్య పూర్వకమైన వాతావరణం, గోప్యత, అనుకూలత లభిస్తాయన్నారు. కక్షిదారులందరూ ఈ మధ్యవర్తిత్వ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. దీప దైవ కృప (సీనియర్ సివిల్ జడ్జి), ఎల్ దేవిరత్నకుమారి (ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి), కె. శ్రీహరి (అదనపు జూనియర్ సివిల్ జడ్జి) టి సత్యనారాయణ (బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్)తో పాటు పలువురు న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డీఎస్సీ అవకతవకలపై చర్చ జరగాలి

డీఎస్సీ 2025 లో జరిగిన అవకతవకలపై ప్రతి నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లో చర్చ జరగాలని, జరిగిన చర్చ ప్రతి మండలంలో గ్రామస్థాయికి చేరాలని వైయస్సార్సీపి అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు )అన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ కేంద్రం అనపర్తి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసీపీ శ్రేణులను ఆయన కోరారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో టౌన్ హాల్ సమావేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు, నిరుద్యోగ భృతి హామీల అమలుపై రామకృష్ణారెడ్డి మాట్లాడారు .. ఈ కార్యక్రమానికి పలువురు వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.




## ప్రకృతి వ్యవసాయం అలవర్చు కోవాలి

### ఆత్మ డిప్యూటీ డైరెక్టర్ బాబురావు



సామర్లకోట, ఆగస్టు 5, జి ఎస్ బి వార్త : సామర్లకోట మండలం జి మేడపాడు గ్రామంలోని రైతు శిక్షణా కేంద్రం వద్ద బుధవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ )కాకినాడ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బాబురావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం, జీవన ఎరువులు, పిఎండిఎస్, భూమిని కాపాడుకోవడం గురించి, తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంటని పండించడం గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వంగపండు మురళీధర్ మాట్లాడుతూ వరి పంటకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో నమోదు చేసుకునేందుకు 2026 ఆగస్టు 15 చివరి తేదీ అని తెలిపారు. వరి పంటకు ఎకరానికి రూ.760లు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, కరువు, అధిక వర్షాలు, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టాలకు బీమా ద్వారా ఆర్థిక రక్షణ లభిస్తుందని వివరించారు. పంట రుణం తీసుకున్న రైతులు సంబంధిత బ్యాంకులు లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా, రుణం తీసుకోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ లేదా నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ ద్వారా బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. ఖరీఫ్-2026 సీజన్‌కు సంబంధించిన ఈ-పంట నమోదు కొనసాగుతోందని రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంట, విత్తనాల రకం, నాటిన తేదీ తదితర వివరాలను సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు తెలియజేయాలని కోరారు. అలాగే ప్రతి రైతు ఫార్మర్ ఈకెవైసీను ఆధార్ ఓటీపీ లేదా ముఖ ఆధారిత బయోమెట్రిక్ ద్వారా తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రూప, వి ఎ ఎ నాయుడు, దినేష్, జీ మేడపాడు సొసైటీ ప్రెసిడెంట్ రవి బాబు, సొసైటీ సీఈవో శ్వేత, పుట్టా రాంబాబు, పైని వీరన్న, రైతులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు నియంత్రణకు ప్రజలు భాగస్వాములు కావాలి




యు కొత్తపల్లి ఆగస్టు 5 (జి ఎస్ బి వార్త )కొత్తపల్లి మండలం ఉప్పాడ ఉప్పాడ బీచ్ రోడ్డు సెంటర్ లో పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో "డ్రగ్స్ వద్దు బ్రో" పేరుతో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు ప్లే చేసి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సి ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప్పాడ మరియు పరిసర ప్రాంతాలలో గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం,రవాణాను అరికట్టేందుకు ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత దారితప్పి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా, తల్లిదండ్రులకు మరియు సమాజానికి భారంగా మారుతున్నారని తెలియచేసారు.డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలు ముందస్తు సమాచారాన్ని పోలీస్ శాఖకు అందించి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి భాగస్వాములు కావాలన్నారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎస్ ఐ వెంకటేష్ స్థానిక పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నా రు.

## పెద్దాపురంలో ఆధ్యాత్మిక ఘట్టం...!

### సోదరి మరిడమ్మకు వెంకటేశ్వర స్వామి "చీరా - సారె"



పెద్దాపురం, ఆగస్టు 5, జి ఎస్ బి వార్త : పెద్దాపురం పట్టణంలో బుధవారం ఒక ఆధ్యాత్మిక ఘట్టం కనువిందు చేసింది. సోదరి శ్రీ మరిడమ్మ అమ్మవారికి సోదరుడు అయిన శ్రీవేంకటేశ్వరుడు "చీరా - సారె" సమర్పించారు. అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఈ కార్యక్రమం జరిగింది. అన్నచెల్లెళ్ళ అనుబంధానికి, దైవిక బంధానికి ప్రతీకగా నిలిచే ఈ మహోత్సవంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల చిన రాజప్ప, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజులు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి కె జగదీశ్వర రావు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మరిడమ్మ కి సమర్పించే చీరా - సారె తో పురవీదుల్లో ఊరేగింపు నిర్వహించి మరిడమ్మ ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి సారెకు ఎదురెళ్ళి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వెంకటేశ్వర ఆలయం నుంచి వచ్చిన సారె ను అమ్మవారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులతో పాటు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మధ్య వర్తిత్వంతో వివాదాలకు శాశ్వత పరిష్కారం

అనపర్తి ఆగస్టు 5 ( జి ఎస్ బి వార్త ) సుప్రీం కోర్ట్ సలహాతో కోర్టులు చుట్టూ తిరుగుతూ కాలం,డబ్బు వృధా చేసుకోకుండా మీడియేషన్ ద్వారా వివాదాలు పరిష్కరించ కోవడమే శ్రేయస్కరమని అనపర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వంశీకృష్ణ పిలుపునిచ్చారు. మీడియేషన్ ఫర్ నేషన్ 3.0లో భాగంగా బుధవారం అనపర్తిలో న్యాయవాదులతో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు 1 నుండి డిసెంబర్ 31 వరకు జరిగే ఈ ప్రక్రియ తో ఇరుపక్షాలకు అప్పీల్ లేని శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అనపర్తి జూనియర్ సివిల్ కోర్టు ట్రైనీ అయిన లాయర్లు ఆర్.వి.జి. పట్నాయక్, వెలగల లక్ష్మీనారాయణ రెడ్డి,కోనాల శ్రీధర్ రెడ్డి,టి.వి.వి. రమణమూర్తి ల మధ్య వర్తిత్వంలో కేసులు పరిష్కరిస్తారని తెలియజేశారు.



# ‘నో మ్యాపింగ్’, ‘అసాధారణతల’పై ప్రత్యేక దృష్టి.. 1,775 మంది ఓటర్ల గుర్తింపునకు వేగవంతమైన చర్యలు

## ఈసీ మార్గదర్శకాల మేరకు నోటీసులు జారీ చేసి అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో చేర్చాలి -- నగర ఎన్నికల అధికారి కేటీ సుధాకర్




కాకినాడ సిటీ ఆగస్టు 5 జి ఎస్ బి వార్త : ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ‘నో మ్యాపింగ్’ మరియు ‘అసాధారణతలు’ కింద నమోదైన 1,775 మంది ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా పరిశీలించి, అర్హులైన ఒక్క ఓటరూ జాబితా నుంచి దూరం కాకుండా చర్యలు చేపట్టాలని కాకినాడ నగర ఎన్నికల అధికారి, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ నోటీసుల పంపిణీ, విచారణ, అర్హులైన వారి పేర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘నో మ్యాపింగ్’ మరియు ‘అసాధారణతలు’ కింద నమోదైన 1,775 మంది ఓటర్లకు ప్రత్యేకంగా నోటీసులు జనరేట్ చేసి, వాటిని సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా అందజేసి, తప్పనిసరిగా అక్నాలెడ్జ్‌మెంట్‌లు తీసుకోవాలని సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 13 రకాల ధ్రువీకరణ పత్రాల్లో తగిన పత్రాలను జతచేసి మళ్లీ దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి, అర్హత నిర్ధారణ అనంతరం అర్హులైన వారి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చాలని, అర్హత లేని వారి విషయంలో కారణాలు స్పష్టంగా పేర్కొంటూ ‘స్పీకింగ్ ఆర్డర్స్’ జారీ చేయాలని ఆదేశించారు. అసాధారణతలు అంటే పేరు స్పెల్లింగ్‌లో పొరపాట్లు, ఇంటి పేరు మార్పులు, తల్లిదండ్రుల పేర్లలో తేడాలు, వయస్సుకు సంబంధించిన తప్పులు తదితర వివరాల్లో ఉన్న వ్యత్యాసాలని ఆయన వివరించారు. ఇటువంటి లోపాలు ఉన్న కేసులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి చట్టబద్ధంగా పరిష్కరించాలని సూచించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి బీఎల్ఓ, సూపర్‌వైజర్, ఏఈఆర్‌వోలు పూర్తిగా అవగాహన చేసుకుని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సమయానికి ప్రక్రియ పూర్తి చేయాలని కేటీ సుధాకర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఈఆర్‌వోలు కె. శ్రీనివాస్, గోవిందరాజులు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# పాలమూరు, పాఠశాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమం



అనపర్తి ఆగస్టు 5 ( జి ఎస్ బి వార్త): అనపర్తి మండలం పాలమూరు శ్రీ సత్తి వీర రాఘవరెడ్డి లక్ష్మి నరసయ్యమ్మ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అలాగే మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల (మెయిన్) లో కూడ ఈ వ్యాధి నిరోధక కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా 5సం: నిండిన పిల్లలకు డి పి టి (డిఫ్తీరియా, టైటానస్ పెర్టిసిస్ ) 10,సంవత్సరాలు, నిండిన విద్యార్థిని,విద్యార్థులకు, ఇచ్చినారు. అలాగునే హై స్కూల్ లో 16 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు టీ.డి (ధనుర్వాతం, డిఫ్తీరియా నివారణ), వ్యాక్సిన్‌ను అందించారు. పాఠశాలలోని 1వ తరగతి,5వ తరగతి కలిపి 17 మందికి,10వ తరగతి విద్యార్థులకు 21 మందికి కలిపి 48 మంది ఈ వ్యాక్సినేషన్‌ను పొందారు. ఈ సందర్భంగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయదుర్గ మాట్లాడుతూ, వ్యాధులు రాకముందే వ్యాక్సినేషన్ ద్వారా నివారణ చర్యలు తీసుకోవడం ఎంతో అవసరమని, వ్యాక్సిన్లు పిల్లలను తీవ్రమైన అంటువ్యాధుల నుండి రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని రామవరం పిహెచ్సి వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ దుర్గ , ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు సుగుణరావు ,వైద్య సిబ్బంది నాగరాణి, మల్లేశ్వరి, చంటిబాబు, ఉపాధ్యాయ బృందం, ఆశాలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు .

# తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజాదర్బార్

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులను మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజల సమస్యలను ఓర్పుగా విని, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించాలన్నదే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజాదర్బార్ వంటి కార్యక్రమాలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నాయని, ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించడం ద్వారా సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.



# బడి ఈడు పిల్లలు ఏ ఒక్కరూ ?బడి బయట ఉండ కూడదు

## పదవ తరగతి లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు పనిచేయాలి: జిల్లా కలెక్టర్ శ్రీ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




కాకినాడ,ఆగస్టు 5:(జిఎస్ బి వార్త) : పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల హాజరు పై ప్రత్యేక నిఘా ఉంచాలని,? డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన నాణ్యతను మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.. బుధవారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ మండల విద్యా శాఖ అధికారులతో (ఎం.ఇ.ఓ) నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ?పదవ తరగతి లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా ను రాష్ట్రంలో ముందంజ లో నిలపాలన్నారు.బడి ఈడు పిల్లలు ఎవరూ కూడా బడి బయట ఉండకుండా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పక్కాగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం అయ్యేలా వినియోగించి, సకాలంలో బిల్లులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక సర్వేలు నిర్వహించి, 95 శాతం ఎన్రోల్మెంట్ సాధిం చాలన్నారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో ఎక్కువ మంది విద్యా ర్థులు చేరేలాచర్యలు తీసుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పదవ తరగతి లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి, జిల్లాను రాష్ట్రంలోనే ముందంజలో నిలపడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు ఎనిమిదో తరగతి నుంచే విద్యార్థులకు తగిన తర్ఫీదు ఇస్తూ పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.కీలకమైన గణితం,సైన్స్,సోషల్ స్టడీస్ వంటి ప్రధాన సబ్జెక్టులపై విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించాలన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణఅమలు చేయడంతో పాటు,ప్రతి రోజూ సాయంత్రం 4 నుండి 5 గంటల మధ్య స్లిప్ టెస్ట్ లు నిర్వహించి వారి పురోగతి ని బేరీజు వేసు కోవాలన్నారు. పాఠశాలల్లోఅమలువుతున్న ‘డొక్కా సీతమ్మ మధ్యా హ్న బడి భోజనం’ఎంతో నాణ్యతతో, రుచికరంగా ఉండేలా పర్యవేక్షించాల న్నారు.... విద్యార్థులకు అందించే భోజనం పై సంతృప్తి స్థాయిలను మరింత మెరుగుపర చాలన్నారు... ఇంటర్మీడియట్ కళాశాలల్లో కూడా విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల హాజరు శాతంతో పాటు మిడ్-డే మీల్ (మధ్యాహ్న భోజన) అమలు తీరును అధికారులు క్రమం తప్ప కుండా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కడప జిల్లాలో మాదిరిగా సెంట్రల్ కిచెన్ ఏర్పాటుకు ఎక్స్పోజర్ విజిట్ చేసి స్థానికంగా సెంట్రల్ కిచెన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులను ఆదేశిం చారు . ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్,సమగ్ర శిక్ష ఎ పి సి పి వి సత్యనారాయణ,జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి జ్యోతుల రాంబాబు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కరప కెమిస్ట్ అధ్యక్షులు కు మాతృ వియోగం

## నడుకుదురులో ఎమ్మెల్యే నానాజీ, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పరామర్శ



కరప (జిఎస్ బి వార్త) : కరప మండలం కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు, టీడీపీ నాయకులు యాసలపు విష్ణుమూర్తి మాతృ మూర్తి యాసలపు రామలక్ష్మి (60)ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగాబుధవారం కరప మండలం నడకుదురు కొప్పుల వెలమ కల్యాణ మండపం లో ఆమె సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్తిబాబు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరావు, టీడీపీ కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, జిల్లా కెమిస్ట్, కార్యదర్శి సాధనల శ్రీనివాస్, మండల కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ సభ్యులు, టీడీపీ, జనసేన నాయకులు మాజీ వైస్ ఎంపీపీ యాసలపు దుర్గా ప్రసాద్, జయంద్రబాబు, బందారు మురళి,భోగిరెడ్డి కొండబాబు వివిధ పార్టీలు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# పాదం, చీలమండ సమస్యలకు యశోదాలో ఆధునిక చికిత్సలు: డాక్టర్ ఆదిత్య సోమయాజి.

కాకినాడ సిటీ ఆగస్టు 5 జి ఎస్ బి వార్త : పాదం, చీలమండలకు సంబంధించిన గాయాలు, వంకర పాదాలు, డయాబెటిక్ ఫుట్ వంటి సమస్యలకు హైదరాబాద్ యశోదా ఆసుపత్రిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చికిత్సలు అందిస్తున్నామని యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ ఆదిత్య సోమయాజి తెలిపారు. బుధవారం కాకినాడలో ఆయన మాట్లాడుతూ గతంలో పాదం, చీలమండలకు సంబంధించిన అనేక సమస్యలకు సరైన చికిత్సలు అందుబాటులో లేకపోయినా, ప్రస్తుతం ఆధునిక వైద్య విధానాలతో వాటిని సమర్థవంతంగా నయం చేయవచ్చని చెప్పారు. వంకర పాదాలను కూడా శస్త్రచికిత్స ద్వారా సరిచేసే అవకాశం ఉందన్నారు.డయాబెటిస్ కారణంగా పాదాల్లో గాయాలు లేదా పుళ్లు ఏర్పడినంత మాత్రాన కాలు తొలగించాల్సిన అవసరం లేదని, సమయానికి చికిత్స తీసుకుంటే చిన్నపాటి వైద్య విధానాల ద్వారానే చాలా సమస్యలను నయం చేయవచ్చని వివరించారు. రోబోటిక్ శస్త్రచికిత్సలు సురక్షితమైనవని, ఈ విధానంలో రోగులు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. డయాబెటిక్ ఫుట్ సమస్యల చికిత్సకు కూడా యశోదా ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సాయి కిరణ్ మాట్లాడుతూ పాదం,చీలమండ సమస్యలకు అనుభవజ్ఞులైన వైద్యుల సేవలు, అత్యాధునిక వైద్య పరికరాలతో యశోద ఆసుపత్రిలో సమగ్ర చికిత్స అందిస్తున్నామని తెలిపారు. సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

# పారిశుధ్యం అందరి బాధ్యత,ప్రజలందరూ ఇందులో భాగస్వామ్యం కావాలి :జిల్లా కలెక్టర్




కాకినాడ,ఆగస్టు05:(జిఎస్ బి వార్త) : పారిశుధ్యం అందరి బాధ్యత,ప్రజలందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పిలుపు నిచ్చారు.. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు కాకినాడ జిల్లా వ్యాప్తంగా పరిసరాల పరిశుభ్రత,చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో రూపొందించిన ప్రత్యేక గీతాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమాజంలో చెత్తను సరిగా డిస్పోజ్ చేయకపోవడం పెద్ద సమస్య గా మారిన తరుణంలో, చెత్తను తడి, పొడి చెత్తగా వేరుచేసి తడి చెత్తను వర్మి కంపోస్ట్ ఎరువు గాను,పొడి చెత్తను ‘స్వచ్ఛరథం’ ద్వారా నిత్యా వసర సరుకులు పొందేలా మార్చు కోవచ్చని,శ్రద్ధగా విభజిస్తే “చెత్త కూడా సంపదగా” మారుతుందని ఈ పాట ద్వారా సందేశమిచ్చారు. పారిశుధ్యం అందరి బాధ్యత అని, ప్రజలందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చిన ఈ పాటను కాజులూరు ఎంపిడిఓ శ్రీ జాగరపు రాంబాబు రచించగా, ప్రత్తిపాడు జల వనరుల శాఖ ఎఈఈ డా. పొట్నూరి రజనీకాంత్ స్వరకల్పన చేసి పాడారు, అలాగే కాజులూరు ఎంపిడిఓ ఆఫీస్ డా. శివకోటి విజయ్ ప్రసాద్ సంగీతాన్ని అందించారు.

# “రెండేళ్ల హామీ – ఇంకా మొండిచేయి: మాదిగల్లో పెరుగుతున్న అసంతృప్తి”




కాకినాడ, (జిఎస్ బి వార్త ) : టీడీపీకి ఎం ఆర్ పి ఎస్ , MSP అల్టిమేటం ఇస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు.కోనసీమలో రాజకీయ సమీకరణాలు మారే బుధవారం కాకినాడ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన మీ్రాూ, మీ్రా విలేకరుల సమావేశం లిఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజకీయాల్లో కీలక మలుపుగా మారే అవకాశం కనిపిస్తోందన్నారు. కాకినాడ జిల్లా ఎం ఆర్ పి ఎస్,మీ్రా ఇంచార్జ్ పసుపులేటి చిన్నబాబు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మీ్రా జాతీయ సీనియర్ నాయకులు మాజీ పొలిటికల్ బ్యూరో సభ్యులు ముమ్మిడివరం చిన్న సుబ్బారావు మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మీడియాతో మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి మాదిగ సామాజిక వర్గానికి ఏమ్మెల్సీ పదవి ఇస్తామని బహిరంగ హామీ ఇచ్చింది. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా ఆ హామీ ఇప్పటికీ కాగితాలకే పరిమితమైందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మాదిగ జనాభా 18–20% వరకు ఉన్నప్పటికీ, గత దశాబ్దకాలంగా శాసనసభలో కానీ, శాసనమండలిలో కానీ మాదిగ ప్రాతినిధ్యం శూన్యం. నామినేటెడ్ పదవుల్లోనూ ప్రాధాన్యత కరువైందని తెలిపారు.మాదిగ సామాజిక వర్గంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. తమ ప్రధాన డిమాండ్లు – లిఏమ్మెల్సీ పదవి – తక్షణ అవసరం: కోనసీమ జిల్లాలో మాదిగలకు బలమైన సామాజిక పునాది ఉంది. ఏమ్మెల్సీ ఇవ్వకపోవడం “ఉపయోగించుకుని వదిలేశారు” అనే భావనను కలిగిస్తోంది. రాబోవు మీజ నామినేషన్లలో అవకాశం ఇవ్వకపోతే అది ప్రత్యక్ష రాజకీయ తిరుగుబాటుకు దారితీస్తుంది. పి .గన్నవరం ఇంచార్జ్ ఌ 2029 ఏమ్మెల్యే టికెట్: పి .గన్నవరం నియోజకవర్గంలో మాదిగ ఓటర్లు నిర్ణయాత్మక శక్తి. ఇక్కడ టీడీపీ ఇంచార్జ్ పదవి, 2029 ఎమ్మెల్యే టికెట్ మాదిగలకు ఇవ్వకపోతే సాంప్రదాయ ఓటు బ్యాంకు చీలిపోయే ప్రమాదం ఉంది. 2024లో మీ్రా పోటీ చేయకపోవడం వల్లనే టీడీపీ గెలిచిందనే వాదన బలంగా ఉంది. స్థానిక ఎన్నికలు – సెప్టెంబర్, అక్టోబర్ 2026: వార్డు నుంచి జడ్పీటీసీ వరకు జనాభా దామాషా ప్రకారం సీట్లు ఇవ్వాలనే డిమాండ్ గ్రామస్థాయిలో MSP, MRPS కేడర్‌ను బలోపేతం చేస్తుంది. ఇది 2029 సార్వత్రిక ఎన్నికలకు గ్రౌండ్ ప్రిపరేషన్ లాంటిది. “పై డిమాండ్లు నెరవేర్చకపోతే మేము తెలుగుదేశం పార్టీ విధి విధానాలతో విభేదిస్తాం. టీడీపీకి సరైన బుద్ధి చెప్తూ వ్యతిరేకంగా కోనసీమ జిల్లాలో మాదిగలు, మందకృష్ణ మాదిగ స్థాపించిన లిమహాజన సోషలిస్టు పార్టీ (MSP)లిని బలపరచి మా సత్తా చాటుకుంటాం” అని చిన్న సుబ్బారావు మాదిగ స్పష్టం చేశారు. కోనసీమ జిల్లాలో MSPకి సొంత ఓటు బ్యాంకు ఉంది. 2014, 2019లో మీ్రా పోటీ చేసిన చోట టీడీపీ, వైసీపీ గెలుపోటములను ప్రభావితం చేసింది. 2024లో పొత్తులో భాగంగా మీ్రా పోటీ చేయలేదు. ఇప్పుడు హామీలు నెరవేర్చకపోతే 2026 స్థానిక ఎన్నికల నుంచే మీ్రా స్వతంత్రంగా బరిలోకి దిగితే టీడీపీకి నష్టం తప్పదన్నారు .ముఖ్యంగా ఏస్సీ వర్గీకరణ అమలు తర్వాత మాదిగ సామాజిక వర్గంలో వచ్చిన రాజకీయ చైతన్యం మీ్రాకి అదనపు బలం. ఈ సమావేశం ఆ చైతన్యానికి నిదర్శనమన్నారు.ఇది కేవలం డిమాండ్ కాదు, లిరాజకీయ అల్టిమేటంగా భావించి . టీడీపీ స్పందించే తీరుపై కోనసీమ జిల్లా భవిష్యత్ రాజకీయ సమీకరణాలు ఆధారపడి ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎంఎల్ఎఫ్ అధ్యక్షులు కిలాడి దయానందరాజు,కాకినాడ జిల్లా కో ఇన్చార్జ్ పలివెల నవీన్ మాదిగ, కాకినాడ టౌన్ అధ్యక్షులు తుమ్మలపల్లి సంతోష్ మాదిగ, కాకినాడ జిల్లా కో ఇంచార్జ్ వల్లూరు సత్తిబాబు, కాకినాడ టౌన్ ఎంఎస్పి అధ్యక్షులు పల్లపాటి శీను, కాకినాడ జిల్లా ఎంఎస్పి మాజీ ప్రధాన కార్యదర్శి దూలపల్లి వెంకటరమణ మాదిగ, పెద్దాపురం ఎంఎస్పి మండల అధ్యక్షులు విప్పర్తి రవి మాదిగ, కాకినాడ రూరల్ మండలం అధ్యక్షులు వేమగిరి రవి మాదిగ, ఎంఎస్పి గౌరవ అధ్యక్షులు ఉడత వీరబాబు, ఇంధన చిన్నారి, మిరియాల వీరబాబు, నరుకుర్తిరాజు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.